12.11.1993 శుక్రవారం, 10 పేజీలు, సంపుటి: 64, సంచిక: 46, విడిప్రతి: రు.2.00 లు

Regd. No. HNL. 18

జమీన్ రైతు

జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి, స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

నూతన దృశ్య సృష్టి
తక్కువ ధరలో ఎక్కువ మన్నికైన
PH: 25446
PHILIPS
ఫిలిప్స్ టి.వి.లు
రేడియోలు - స్టీరియోలు
సేల్స్ & సర్వీస్ డీలర్లు :
SS పాయింట్
17/125 ట్రంక్ రోడ్, హోటల్ రాజ్ కోట్ ఎదురుగా, నెల్లూరు

పెద్దల్లుడు అలుకపాన్పు ఎక్కితే, చిన్నల్లుడు "అమ్మగారి"ని సేవించి ప్రసన్నురాలిని చేసుకుంటున్నాడు!

పడుచు భార్యకే పార్టీ పెత్తనం!

రాజమండ్రి, నల్గొండ మినీ మహానాడుల ద్వారా ముసలి ఎన్టీఆర్ పడుచు పెళ్లాం శ్రీమతి లక్ష్మీపార్వతి తెలుగుదేశం పార్టీ కార్య కలాపాలలో ప్రత్యక్ష లోక్యానికి నాంది పల్కారు. రాజకీయాలలోకి రాను అంటూనే, పతి సేవే తన పరమార్థమని పత్రికల వారి

రాజమండ్రి, నల్గొండ సభలద్వారా తెలుగు దేశంలో తన తర్వాత స్థానం తన అర్ధాంగి లక్ష్మీపార్వతి దేనని వెల్లడి చేశాడు ఎన్టీఆర్; అల్లుళ్లను దూరంగా నెట్టేశాడు!

దగ్గర చిలక పలుకులు పలుకుతూనే ఆమె తెలుగుదేశం పార్టీలో ఎన్టీఆర్ తర్వాత స్థానం తనదేనని వెల్లడి చేశారు.

లక్ష్మీపార్వతి పార్టీ రంగ ప్రవేశం తెలుగుదేశం కార్యకర్తలెవరికీ ఆశ్చర్యం కల్గించలేదు. కానీ ఆయన కుటుంబ సభ్యులకే ఈ పరిణామం దిమ్మ తిరిగేట్లు చేసింది. ముసలి ముప్పందాన, తనలోని ఏ బలహీనతనో కనిపెట్టి, నొక్కి పెట్టి, తనను వివశుడ్ని చేసిన లక్ష్మీపార్వతితో దాదాపు రెండేళ్ల నుంచి ఎన్టీఆర్ అనధికార కాపురం చేస్తున్నరు; ఇది మొదట మొదట అతడి కుటుంబ సభ్యులకు నచ్చలేదు. చంద్ర బాబు నాయుడు వంటి వారు ఆమెను ఒక దశలో ఇంటి నుంచి బయటకు పంపి, దాచి పెట్టారు కూడా! అయితే అప్పుడు ఎన్టీఆర్ నిరాహార దీక్ష చేసి, పార్టీని రద్దు చేసేస్తానని భయపెట్టి, ఆస్తి మొత్తం ఎవ్వరికీ కాకుండా చేస్తానని బెదురు పెట్టి లక్ష్మీపార్వతిని ఇంటికి తెచ్చుకున్నారు. రోత కల్గించే ఈ ప్రవర్తన, అది పత్రికల కెక్కి ఇంటి పరువు గంగ పాలు కావడం, ఇంట్లో జుగుప్సాకరంగా ఎన్టీఆర్



లక్ష్మీపార్వతితో తిరగడం చూసి పెద్దల్లుడు డాక్టర్ వెంకటేశ్వర రావు ఈ గబ్బు కంటే మీరు పెళ్లి చేసుకోవడమే ఉత్తమమని సలహా ఇచ్చారు. ఆ సమయంలో ఎన్టీఆర్ లక్ష్మి పార్వతిని తాను ఇంటి వరకే పరిమితం చేస్తానని వెంకటేశ్వర రావుకు మాట ఇచ్చాడట. అందువల్లే ఆయనీ వృద్ధాప్యపు వెర్రిని సమర్థించారు.

కాని పెళ్లి తర్వాత పరిస్థితి మారి పోయింది. ముసలి ముప్పందాన

పార్టీలో ఏమిజరిగినా తనకు తెలియాలని, నాయకులందరూ ఎవరైనా తనను కలవాలని లక్ష్మిపార్వతి హుకుం జారీచేశారు; జిల్లా ల నుంచి వచ్చేవారు ఆమె కాళ్లకూ దండం పెట్టి వెళ్తున్నారు;

తన మనసును రంజింపజేసి, మారు మనువాడిన లక్ష్మీపార్వతి కోసం, ఆమెను సంతోష పెట్టడం కోసం ఎన్టీఆర్ దేనికైనా సిద్ధపడుతున్నారు. ఆమె గీసిన గిరి దాటలేని మానసిక దౌర్బల్యం ఎన్టీఆర్‌కు, అతడి కుటుంబ సభ్యులకు మధ్య మరొక సారి స్పర్థలు రేకెత్తిస్తున్నది. రాజమండ్రి సభకు ఆమెను వెంట బెట్టుకొని బయల్దేరడం పట్ల డాక్టర్ వెంకటేశ్వర రావు అభ్యంతరం చెప్పారట. అయితే ఆమె తనకు తోడుగా మాత్రమే వస్తుందని, వేదికెక్కదని నమ్మబలికి రైలెక్కారు. తీరా సభ మొదలైన తర్వాత ఆమెను ప్రజలకు పరిచయం చేసి, మాట్లాడమని మైకు స్వయంగా అందించారు. నల్గొండ సభలో తనతో పాటు, ఆమెకో ఆసనం ఏర్పాటు చేయాలని ముందుగా వర్తమానం పంపించారట. ఈ రెండు సభలలోనూ ఇద్దరల్లుళ్లను ఎవ్వరూ పట్టించు కోలేదు. వారిని మాట్లాడమన్న వారూ లేరు. గెస్టుహౌస్‌లో కూడా అల్లుళ్లను దూరంగా పెట్టి లక్ష్మీపార్వతిని తన గదిలో వుంచుకున్నా రాయన. విలేఖరుల సమావేశంలోనూ అల్లుళ్ళు దూరం, అర్ధాంగి దగ్గరగా వుండినారు. తన కాళ్ళకు దండం పెట్టను వచ్చేవారందరి చేతా, ఆమె కాళ్లనూ

కొరవ 6 పేజీలో

ఈ ఇంజనీర్లకు సిగ్గనేది వుండదా?

అండర్‌బ్రిడ్జిలే హైవేపాలిట శాపాలైనాయి!

కలకత్తా, మద్రాసు, జాతీయ రహదారి మీద రెండు రోజుల పాటు ట్రాఫిక్ - నిల్చిపోయింది. ఎక్కడి బండ్లక్కడ ఆగిపోయాయి. తుఫాన్ రాలేదు; పెన్నవంటి నదులు పొంగి ప్రవహించలేదు; చెరువులు తెగి రోడ్డుకు గండ్లు పడలేదు. చెట్లు విరిగి పడలేదు; బ్రిడ్జిలు కూలలేదు. అయినా ట్రాఫిక్ ఆగిపోయింది. ఎందుకో తెలుసా? నెల్లూరు టౌన్‌లో అటు ఇటు కదలడానికి వీలులేక! రోడ్డుకు అటు, ఇటు లింకు కల్పే రెండు అండర్ బ్రిడ్జిలూ నీటితో మునిగిపోయి ! చెప్పుకోవడానికే సిగ్గుగా, అవమాన కరంగా వున్న కారణమిది. జాతీయ రహదారిలో కొన్ని వందల రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలు వున్నాయి. ఎంత పెద్ద వాన కురిసినా, వెల్లువై పారినా అవేవీ ట్రాఫిక్‌కు అవరోధం కావడం లేదు. మహా అయితే ఒక గంట, రెండు గంటలు ట్రాఫిక్‌ను

రెండునెలలక్రింద వేసినరోడ్డుకూడా నామరూపాలు లేకుండాపోయింది; నెల్లూరురెండు భాగాలుగాచీలి సంబంధాలు కోల్పోయింది!

స్తంభింప జేస్తాయి. అట్లా రోజుల తరబడి లారీలు, బస్సులను రోడ్లో నిలబెట్ట వలసిన పరిస్థితి ఎక్కడా లేదు; ఎప్పుడూ వుండదు. ఈ రెండు బ్రిడ్జిలూ దాటితే గండం గడిచినట్లే లెక్క! హైవేలో కాకుంటే, ఇంకొక వేలో లారీలు మద్రాసుకు చేరుకొని వుండేవి. కానీ వాటికా అవకాశం లేదు. రెండూ నీళ్లలో మునిగిపోయాయి. ఏడెనిమిదడుగుల లోతు వెల్లువ అది. ఆత్మకూరు బస్టాండు దగ్గరైతే ఇటు పొట్టి శ్రీరాములు బొమ్మ, అటు సుభాష్ చంద్రబోసు బొమ్మ వరకు నీళ్లే. బ్రిడ్జి క్రింద ఒక కిరోసిన్ ట్యాంకర్ మునిగి పోయింది. బ్రిటిష్ వాళ్ల హయాంలో కట్టారు ఈ బ్రిడ్జిని. యాభై ఏళ్లుదాటింది దాని వయస్సు. పాపం ఎప్పుడూ వెల్లువనేదే ఎరుగదు. ఎంత పెద్ద తుఫానైనా ఇబ్బంది పెట్టలేదు. మహాఘనత వహించిన

కొరవ 6 పేజీలో

దీపావళి పండుగకు

PHILIPS

గొప్ప తగ్గింపు ధరలు

8.11.93 నుండి 30.11.93 వరకు

	పాత రేటు	కొత్త రేటు
25W నుండి 60W వరకు	9.60	9.00
100W	10.10	10.00
OW నైట్‌ల్యాంప్	9.75	9.25
4F T.L. 40W Bulb	42.00	40.00
4F T.L. 36W Bulb	40.00	37.00
40 W ట్యూబ్‌లైట్ సెట్	250/-	240/-

అథరైజ్డ్ డీలర్లు

సాయినాథన్ & కో

నెల్లూరు. ఫోన్: 25078

బజారులో నకిలీలు కొని మోసపోకండి

ఉత్తరభారతం రామదండుకే స్వంతం!

ఉత్తర భారత దేశంలో ఎన్నికల కలకలం జోరా స్థాయిలో వుంది. ఇప్పటికి మూడు రాష్ట్రాలలో - ఢిల్లీ హిమాచల్ ప్రదేశ్ రాజస్థానలలో - పోలింగు పూర్తయింది. కీలకమైన ఉత్తర ప్రదేశ్ మధ్య ప్రదేశ్‌లు మిగిలి వున్నాయి. ఇప్పటి వరకు ఎన్నికలు ప్రశాంతమే 3 రాష్ట్రాల పోలింగ్‌లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనా జరగలేదు. అవి హింసాత్మక రాష్ట్రాలు కావు కూడా! అసలు సమస్య వుండేది ఉత్తర ప్రదేశ్‌లో. ఆ ఎన్నికకు ఇంకా రెండు వారాలకు పైగా వ్యవధి వుంది.

ఢిల్లీలో అనూహితంగా ఓటర్లు పెద్ద సంఖ్యలో - 60 శాతానికి మించి - పోలింగ్‌లో పాల్గొన్నారు. రాజకీయ పరిశీలకులను ఆశ్చర్య పరిచిందిది. సాధారణంగా ఢిల్లీ ఓటర్లు ఎన్నికల పట్ల పెద్దగా ఆసక్తి చూపరు. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లలోనూ పోలింగ్ 50 శాతం మించింది.

పత్రికలు నిర్వహిస్తున్న ఒపీనియన్ పోల్స్‌తో పాటు, నాయకులు, పార్టీ వర్గాలనుంచి అందుతున్న సమాచారం పరిగణనకు తీసుకుంటే ఈ ఎన్నికలలో 'రామదండు' పైచేయి సాధిస్తుందనే అనిపిస్తున్నది. ప్రధాన మంత్రి శ్రీ పివి నరసింహారావు ఎంత ప్రయత్నం చేసినా, ఎన్ని బహిరంగ సభలలో మాట్లాడినా కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో అనురక్తి పెంచలేక

ఐదు రాష్ట్రాలు వారి పరమైనా ఆశ్చర్యం లేదు!

పోయారు. ఉత్సాహం కల్గించ లేక పోయారు. బిజెపికి వ్యతిరేకంగా లౌకిక పార్టీలన్నింటినీ ఏకం చేసి సమైక్య ప్రతిఘటన ఇవ్వడం తోనూ విఫలం కావడం బిజెపి పరిస్థితి నల్లేరు పై బండి వలె వుంది. పరిస్థితి చూస్తుంటే, ఐదురాష్ట్రాలూ వారి హస్తగతమై పోతాయనే అనిపిస్తున్నది.

హిందువులు - అగ్రవర్ణం, అణగారిన కులం అన్నతేడా లేకుండా బిజెపిని వరించారు. ఢిల్లీ నగరంలో శిక్కులూ బిజెపికే ఓటు వేశారు. ఇందిరా గాంధీ హత్యానంతర దుర్ఘటనల వల్ల, స్థానిక కాంగ్రెస్ నాయకులపై శిక్కులకు అపరిమిత కోపం వుంది. ముస్లింల ఓట్లు చీలిపోయాయి. బాబ్రీ మసీదు కూల్చివేతలో బిజెపికి, కాంగ్రెస్‌కు సమ భాగస్వామ్యం వుందన్న కినుకతో వున్న వారంతా జనతాదళ్ వంటి పార్టీలకు వేశారు. కొంత మంది ముస్లింలు మాత్రం ప్రథమ శత్రువుగా బిజెపిని భావించి, ఆ పార్టీ అభ్యర్థిని ఎవరైతే ఓడించ గలరో స్థానికంగా అంచనాలు వేసుకుని నిర్ణయం తీసుకున్నారు. ముస్లింలందరూ ఈ నిర్ణయానికి వచ్చి వుంటే ఒక్క ఉత్తర్ ప్రదేశ్ మినహా తతిమా రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు మేలు జరిగే వుండేది. కాని జనతా దళ్ వంటి పార్టీలకు ఆ ఓట్లు పడి వృధా అయి పోయాయి. నిర్ణయంలో తప్పు జరిగితే అత్యంత ప్రమాద కారులైన బిజెపి వారు అధికారంలోకి వచ్చేస్తారని ముస్లింలకు నచ్చెప్పడంలో కాంగ్రెస్ నాయకులు విఫలమైనారు.

ఢిల్లీ వంటి రాష్ట్రాలు చాలా నయం - కాంగ్రెస్ ద్వితీయ స్థానంలో నైనా వుంది. ఉత్తర ప్రదేశ్‌లో మాత్రం ఆ పార్టీ అత్యంత హేయమైన పరిస్థితిలో నాలుగవ స్థానానికి నెట్టి వేయ బడినట్లు వార్తలందుతున్నాయి. బిజెపి, సమాజవాది జనతాపార్టీ, అజిత్‌సింగ్ జనతాదళ్‌ల తర్వాత బిక్కు బిక్కు మంటున్నది కాంగ్రెస్. ఆ పార్టీ నూరేళ్ల చరిత్రలో ఇంతటి దయనీయ పరిస్థితి ఎప్పుడూ లేదు. ఎమర్జెన్సీ తర్వాత, ఓటమి ఎదురు చూసినా- గౌరవ ప్రదమైన రెండవ స్థానంలో వుండ గల్గింది; అవకాశం రాగానే తిరిగి అధికారం చేపట్టింది.

ఒక పార్టీగా కాంగ్రెస్ ఇటు హిందువులు అటు ముస్లింల ద్వేషానికి గురి కావడమే ఈ పరిస్థితికి కారణం. వ్యక్తిగా ములాయం సింగ్ యాదవ్ ప్రజలలో కల్గించుకున్న విశ్వాసాన్ని, ప్రభుత్వ పరంగా కల్పించుకోవడంలో పివి నరసింహారావు విఫలమైనారు. ఆయన మాటలను, చేతలను విశ్వసించే స్థితిలో ప్రజలు లేరు. అందువల్లే ఆయన సభలకు జనం రావడం లేదు. ఉత్తర ప్రదేశ్‌లో బిజెపికి నిజమైన పోటీ ఇస్తున్నది ములాయం సింగ్ యాదవ్ మాత్రమే. అయితే అతడు అత్యాశకు పోయి, అధికారం పంచుకోవడానికి ఇష్టపడక, విపిసింగ్ అజిత్ సింగ్‌లతో కలసి పని చేయడానికి తిరస్కరించడంతో బిజెపి వ్యతిరేక ఓట్లు చీలిపోతున్నాయి. పై, ముగ్గురు నాయకులు సమైక్యంగా పోటీలో దిగివుంటే, ఈ కీలకమైన రాష్ట్రంలో బిజెపి స్పీడుకు మంచి బ్రేక్ వేసి వుండగల్గేవారు. దురదృష్ట వశాత్తు, నాయకుల వ్యక్తిగత అహంకారం, అధికార దాహం ఆ పరిణామాన్ని నిరూపించాయి.

మధ్యప్రదేశ్ కొంత నయం. అక్కడ కాంగ్రెస్ పార్టీ ద్వితీయ స్థానంలో వుంది. బిజెపికి ప్రభంజనమేదీ లేదు. ఇక్కడా పివి పొరపాటు చేశారు. ఈ రాష్ట్రంలో మాధవరావు సింధియాకు అపారమైన ప్రజాభిమానం వుంది. అర్జున్ సింగ్‌కు బలోపేతమైన అనుచర వర్గం వుంది. వీరిద్దరికి కళ్లెం అప్ప చెప్పివుంటే పార్టీ కొంతకు కొంతైనా గట్టెక్కి పరువు నిల్పుకొని వుండేది. కాని ప్రజలనుంచి దూరమై పోయిన శుక్లా కుటుంబాన్ని పివి దగ్గరకు తీశాడు. అర్జున్ సింగ్, మాధవరావు సింధియాలకు ఒక చెక్‌గా ఆయన్ను పెంచాడు. ఈ అంతర్గత విభేదాలు పార్టీ భవిష్యత్‌ను నాశనం చేస్తున్నాయి.

శ్రీ ప్రసన్న విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానము

మైపాడు, ఇందుకూరు పేట మండలం, నెల్లూరుజిల్లా

టెండరు నోటీసు

శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామి దేవస్థానము నందు ఈ దిగువ తెలియపరచిన పనులకు అనుభవము కలిగిన దేవాదాయ ధర్మాదాయ శాఖ రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారంలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

నెం	పని వివరం	అంచనా విలువ	టెండరు ధరావత్తు టెండరు సమయమున	టెండరు ధరావత్తు అగ్రిమెంటు సమయమున	పని పూర్తి కాలము	టెండరు ఫారం ఖరీదు
1.	స్వామి వారి దేవస్థానం ప్రహరీ	63,000/-	945/-	630/-	3 నెలలు	50/-
2.	అలంకార మండపం వాహన మండి శాల నిర్మాణము	98,000/-	1470/-	980/-	4 నెలలు	50/-
3.	దేవస్థానమునకు పూర్తిగారంగులు వేయుట సమగ్రహమంతపంమినహా	56,000/-	840/-	560/-	2 నెలలు	50/-

1. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు 6.12.93వరకు స్వీకరింపబడును.
2. టెండరు షెడ్యూలు 7.12.93నుండి9.12.93వరకు ఇవ్వబడును.
3. ప్రతి టెండరు షెడ్యూలు కొరకు రూ50/-లు పై దేవస్థానము కార్యాలయము నందు చెల్లించి పొందవలయును.
4. టెండర్లు స్వీకరించుటకు చివరి తేది 14.12.93 మధ్యాహ్నము 3గం. వరకు.
5. టెండర్లు 14.12.93తేది సాయంత్రం 5గం. హాజరైన కాంట్రాక్టర్ల సమక్షమున పై దేవస్థాన కార్యాలయములో కార్యనిర్వాహణాధి కారి చేత తెరువబడును.
6. ఎట్టి కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా టెండరు నందు కొన్నిభాగాలను గాని తొలగించుటకు గాని లేదా అంగీకరించుటకు గాని దేవస్థానము యొక్క కార్యనిర్వాహణాధికారికి పూర్తి అధికారము కలదు.

వేగూరు కృష్ణ రాజేంద్రరావు

తేది6.11.93 కార్యనిర్వాహణాధి

ఓ మాట → - అల్లూరు రహీం

యుగాలు మారినా 'స్త్రీ'
పురుష దౌష్ట్యానికి బలౌతూనే వుంది.
కృతయుగంలో 'మాట'కై
సంతలో బలి పశువును చేసిన 'హరిశ్చంద్రుని'
ఓ మాటయైన అనని చంద్రమతి..
త్రేతాయుగంలో అగ్ని పరీక్ష పై
నమ్మిక లేక ... నిండు చూలాలను
కారడవికి పంపిన 'సకల గుణాభిరాముని'
ఓ మాట అనని సీత...
ద్వాపర యుగంలో నిండు సభలో
జూదమున ఓడి
ఆలికి వస్త్రాపహరణ చేస్తున్నా
ధర్మమనే ముసుగులో దాగిన 'నపుంసక' భర్తలను
ఓ మాటయైన అనని ద్రౌపదిలు
ఆనాడు యుగానికి ఒక్కరే
కాని ఈనాడు...
సతికి చితి అయిన చెల్లి లాంటి ''రూప్ కన్వార్'' లు
న్యాయం కోసం కోర్టు గోడలు బీటలు వారేలా ఆర్తనాదాలు
చేసిన తల్లులాంటి షాబానోలు
సంసారాలను కూల్చే సారా వద్దన్నందుకు
వనితలను కుళ్ల బొడిచిన కుటిల ప్రభుత్వాలు
మతం మత్తులో పరదాల మాటున దాగిన
ఆగ్నేయ హృదయాలను మీటినందుకు నస్రీన్‌ను
వెలి వేసిన ఛాందస ఘటనలు
ఈ ప్రాపంచి కాన ఎన్నో!
స్త్రీ పై కెదుగుతున్నదని
నీరోలా నిప్పంటించి వికృత రాక్షసానందాన్నను భవిస్తూ...
వామనుల్లా ''స్త్రీ'' ని అణగ ద్రొక్కేందుకే ఇంటి కెందరో....
గతం గతః అనుకోకుంటే
మన భరత వంశ మూల పురుషుని
తల్లి శకుంతలనే శంకించిన
వంశమున పుట్టినందుకు
ఏడ్వాలా.....
నవ్వాలా!
తిరగబడాలా!!

(6 తేది టౌనహాల్లో జరిగినన గరిమెళ్ల సత్యనారాయణ శత జయంత్యోత్సవ సభలో ఉత్తమ పురస్కారం పొందిన కవిత)



జమీ రైతు

నక్సలైట్ల విధ్వంసం

ఇత్తడి కోపం చిత్ర పై చూపినట్లు పోలీసుల పై వున్న కక్ష కోపాలను ప్రభుత్వ ఆస్తుల పై చూపుతున్నారు నక్సలైట్లు. పీపుల్స్ వార్ అగ్ర నాయకులలో ఒకరైన పులి అంజయ్యను బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపారనే ఆక్రోశంతో చితికించిన భవనాన్నల్లా పేల్చి పారేస్తున్నారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాలలో ఈ వారం పది రోజుల నుంచి ఎన్ని కోట్ల రూపాయల విలువైన ఆస్తి నామ రూపాలు లేకుండా పోయిందో ఊహించలేము. ఎమ్మార్వో కార్యాలయాలు, బ్యాంకులు, టెలిఫోన్ ఎక్సేంజిలు, పంచాయితీ రాజ్ భవనాలు, రైల్వే స్టేషన్లు... ఒకటేమిటి, ఏది అనువుగా కన్పిస్తే దాన్ని డైనమైట్లు పెట్టి పేల్చి పారేస్తున్నారు.

టివిజి వ్యాస్ హత్యతో సంబంధం కల్గిన నాయకుడనే అనుమానంతో పోలీసులు తమచేతికందిన పులి అంజయ్యను నిలబెట్టి కాల్చి చంపారన్న ఆరోపణ వుంది. అది నిజమయ్యే దానికి ఆస్కారం ఎక్కువ. పోలీసులు చేసిన ఆ నేరానికి ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయ భవనాలు ఏమి పాపం చేశాయి? వాటిని నాశనం చేస్తే పోలీసులను కిక్కించి నట్లవుతుందా? ప్రజలను కష్టపెట్టడ మౌతుంది? కూలే ప్రతి భవనం, నష్టమైన ప్రతి పరికరం, ధ్వంసమైన ప్రతి రికార్డు ప్రజలకు సంబంధించినవే. వాటిని పునర్నిర్మించడానికి తిరిగి ప్రజల డబ్బునే వాడాలి. అందుకోసం ప్రజలను కొత్త పన్నులతో బాధించాలి. అంబోతుల పోట్లాటలో లేగదూడల వలె చిక్కుకు పోయి కాళ్లు విరగ్గొట్టు కుంటున్నారు ప్రజలు. ఎప్పుడేమి జరుగుతుందో, ఎవరు పైన బడి తమ ప్రాణాలకు ముప్పు తెస్తారోనని భీతితో బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్నారు.

నక్సలైట్లు చట్టాన్ని ధిక్కరించి తమంతట తాముగా, తాము నిందితులని భావించిన వారికి మరణ శిక్షలు విధించడం, కాల్చి చేతులు తెగనరకడం ఎంత తప్పో పోలీసులు చట్టాన్ని, తమ చేతిలోకి తీసుకొని ప్రతీకారానికి పాల్పడడమూ అంతే తప్పు. ఈ ఇద్దరూ కత్తికి కత్తి, రక్తానికి రక్తం అంటూ ఇట్లా విరవీగితే ప్రజల మనుగడ దినదిన గండం నూరేళ్ల యుష్షుగా మారుతుంది.

పోలీసులు ఎంత కఠినంగా వ్యవహరించినా, ఎందరు ముఖ్యులను మట్టుబెట్టినా రాష్ట్రంలో నక్సలైట్ల ప్రాబల్యం ఏ మాత్రం తగ్గలేదని, సంస్థాగతంగా వారిపునికి బలోపేతంగా వున్నారని ఈ విధ్వంస కాండను బట్టి అర్థమౌతున్నది. అర్ధరాత్రి, అపరాత్రి షోలీసులు ఊహించని లక్ష్యాలను ఎంచుకొని ధ్వంసం చేస్తున్నపుటికీ, నేరుగా ప్రతిఘటించే ధైర్యం లేక దొంగ దెబ్బలు తీస్తున్నపుటికీ, వారి శక్తి పోలీసులకు మించే వుందని అంచనా వేయాలి! కొండపల్లిని అరెస్టు చేసినా, అంజయ్యను చంపినా వారిలో వెనుకడుగు కన్పడడం లేదు. నక్సలైట్లకు, పోలీసులకు మధ్య జరుగుతున్న యుద్ధం ఒక నాటితో అంతమయ్యేది కాదని ఈ పరిస్థితి సూచిస్తున్నది. తెలంగాణా అడవుల్లోకి సైన్యాన్ని దించితే, ఆధునిక ఆయుధాలు సమకూరితే ఆరు నెలల్లో నక్సలైట్లను నామ రూపాలు లేకుండా చేయవచ్చునని పోలీసులు భావించే వారు. కాని బిఎస్ఎఫ్ దళాలు ఏడాది పై నుంచి మకాం పెట్టి వున్నా ఆ లక్ష్యం సగం కూడా నెరవేరలేదు. నక్సలైట్ల ఉధృతి తగ్గలేదు. ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీసులు అప్రమత్తంగా వుండ వలసిన అవసరం వుంది. కేవలం బూటకపు ఎన్‌కౌంటర్లతో నక్సలైట్లను అదుపు చేయడం అసాధ్యం. దీని వల్ల వారు మరింత రెచ్చి పోతున్నారు. మరింత వినాశనానికి పాల్పడు తున్నారు. పోలీసులకంటే ఆధునిక ఆయుధాలు నక్సలైట్ల దగ్గర వున్నాయి. మందుపాతరలు పెట్టి సైన్యాన్ని పేల్చివేయగల నిపుణత, శిక్షణ వున్నాయి. అన్నిటికీ మించి ప్రాణానికి తెగించే తెంపు వుంది. పోలీసుల ముట్టడికి తల ఒగ్గినట్లుకన్పించినా ఎప్పుడో ఒక రోజు మళ్లీ వారు తమ విశ్వరూపం ప్రదర్శించవచ్చు. వారి వ్యవస్థ ఎంత పకడ్బందీగా వుండ కుంటే రాజధానిలో, నిత్యం జనం తిరిగే చిక్కడపల్లి వంటి సెంటర్‌లో ప్రభుత్వ కార్యాలయానికి బాంబులు అమర్చి, పేల్చి పారేస్తారు?

నక్సలైట్ల సమస్య కేవలం బల ప్రయోగంతో అణచి వేయదగింది కాదు. ఆ ఉద్యమం, ఆ పోరాట వీరులు అభివృద్ధి చెందగలుగుతున్న సామాజిక, ఆర్థిక వాతావరణాన్ని సమూలంగా మార్చడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం జరగాలి. గిరిజన గ్రామాలను నాగరిక ప్రపంచంతో అనుసంధానం చేసి, వారి బడుగు జీవితాలలో ఆర్థిక అభ్యున్నతి సాధించడానికి కృషి జరగాలి. నక్సలైట్ల ఉద్యమం అవసరం వారికి లేకుండా చేయాలి. కేవలం పై పూత మందులతో నయమయ్యే చికిత్స కాదిది; శస్త్ర చికిత్స చేసి తీరాల్సిన వ్యాధి ఇది. ముఖ్యమంత్రి, ప్రభుత్వము ఆ రూపంలో మనసు పెట్టి, ప్రణాళికలు రచించడం అవసరం.

జమీ రైతు

12.11.1943

వెల 0-1-6

నటశేఖరుడు నాగరాజారావు అస్తమయం

పులిపాటి-దుఃఖాక్రులు

''అరని దుఃఖము-తీరని లోటు''

ఆంధ్ర నట ప్రపంచానికి, మా ''కాకాజి''గారు ఈ లోకం విడిచి వెళ్లడం. ఎవరు?-''నెల్లూరు నాగరాజారావు'' గారు -వీరు కీశేడొరసామి అయ్యంగారి శిష్యవర్గంలో వారు :-ముఖ్యంగా వీరిలో ఒక్క విశేషమున్నది. ఏమంటే ఎవేషము వేయనివ్వంది. చెడ గొట్టేవారు కారు. అసలు వేషధారణం వీరి సొమ్ము- నా అనుభవంలో నేను చూచినంత వరకు మనవారిలో, పాత్రధారణ వీరు దిద్దుకొన్నట్లు ఎవ్వరి చేత కాదనియే నా తలంపు. వారితో బాగా చనువుగా తిరుగుతున్న వారుకూడ పొల్చలేనటుల తయారయ్యే వారు. అందరికి అనుకూలంగా ప్రవర్తించేవారు. ఉద్యోగస్థులకు కూడ తలలో నాలుకగా నుండెడివారు. ఆంధ్రదేశములో నుప్రసిద్ధ నటశేఖరులని పేర్గాంచిన వారు. నాట్యశాలలో బాగా ప్రవేశంగల వారు. రంగస్థలం మీద మంచి అనుభవజ్ఞులు- ప్రజ్ఞాపంతులు- అయిదారు భాషలు మాట్లాడెవారు, వ్రాసేవారు. పైగా నటించేవారు- రాసేజి!-మేమంతా కాకాజి, కాకాజి అని పిల్చువారం-పై పెద్ద మంచి పాఠశాస్త్ర ప్రావీణ్యులు-మా కాకాజి, మా రావుజి, పరలోక గతులయి సందులకు. ''తీరనిలోటు-ఆరని దుఃఖము''- నటలోకం-కాకాజి, కాకాజి అని కాకిగోల అయిపోయింది: ఏమి వ్రాస్తినేం, ఏం చేస్తినేం-సింపాయిలో. నటసింహ మొక్కటి కూలిపోయింది. వారి ఆత్మశాంతికి పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను!

నటసోదరుడు, పులిపాటి

గ్రామసీమలు

గూడూరు-విద్యాలు

మా గూడూరు హైస్కూలును మంచి స్థితికి దెచ్చిన మా గురువు

50 ఏళ్ల క్రితం ఈ వారం

ఆర్డేపల్లిగారు రిపైర్ అయిన సందర్భములో 5లేదిన శ్రీమాధవగారి అధ్యక్షత్రింద సభ జరిగింది. ఉపన్యాసాలు సంగీతం, వినోద వేషాలు, మున్నగు కార్యక్రమానంతరం అధ్యక్షుని చివర సందేశంతో సభ సమాప్తమైంది.

నెలాఖరున జరుగు పాత విద్యార్థి మహాసభలో శ్రీవారిని సన్మానించి, వారి ఛాయాచిత్రాన్ని విద్యాలయంలో ప్రతిష్ఠించే కృషి జేసి పాత విద్యార్థులు ఋణ విముక్తులు కానున్నారు. ఏ తత్క్షణికి కాకి బంగారపు దొరలు చేయివేస్తే వింతలేంది.

మా కన్నీటి బాష్పాల గురుగట్టుంతో శ్రీవారికి మా విద్యోలు.

-రావు.

పరారి చిత్రగించింది

మంటపం గ్రామంలో ఒక బ్రాహ్మణ స్త్రీ నగల తోటి గమల్ల వానితో పరారి అయింది.

''ప్రారబ్ధ కర్మము అనుభవింపక విడనాడ దెవ్వరికైనను''

-పారుడు.

నెల్లూరు ముచ్చట్లు

ఏటిమీద ప్రయాణం

గత 4,5 తేదుల్లో ఏటిమీద బస్సులు సాగినవి. తర్వాత ఆగిపోయింది. చాలాకాలంగా నీళ్లు పారుతున్నందున జారుడు ఎక్కువగా వుందనే కారణంతో ట్రాఫిక్ ఆపడం సరిగాదు. ఇక ఏటి అవతలకు పోవాలంటే ప్రయాణికులు పడే బాధలు వర్ణనా తీతం. రైల్లలో చేటు దొరకడం లేదు. మంచి బలశాలి కుస్తీబడితేనే గాని బండి ఎక్కజాలడు. ఆడవాళ్ళు, బిడ్డల ప్రాణాలు గజగజలాడి పోతున్నవి.

టిక్కెట్లు గూడ యివ్వడం లేదు. ఈ బాధలు వర్ణిస్తే ఎన్ని పేజీలైనా చాలవు.

కారవ 8 పేజీలో

ఎస్‌పిగారూ- అల్లరిమూకల నుంచి స్త్రీలను కాపాడండి!

టౌన్‌లో అల్లరి మూకల అగడాలు మళ్లీ కనిపిస్తున్నాయి. కాలేజి సెంటర్లు, బస్ స్టాపులు, వీధి కూడళ్లు వీటికి వేదికలయ్యాయి. కాలేజి అమ్మాయిలతో పాటు వుద్యోగినులు, దారిన వెళ్లే మహిళలు కూడా వేధింపబడుతున్నారు. ఉదాహరణకు 4 టౌన్ పోలీస్ స్టేషను సమీపంలోనే ఈ విధమైన అల్లరి జరుగుతున్నా పోలీసులు పట్టించు కోవడం లేదు. ఎవరైనా అడిగితే అక్కడి గ్యాంగులు మూకుమ్మిడిగా దాడి చేయను సిద్ధ పడుతున్నారు. వీరి ఆటకట్టించను ఎస్‌పి గారు ఏదైనా కార్యక్రమం చేపడితే బాగుంటుంది.

నెల్లూరు -నవీన్ కుమార్

మరో బుల్లెట్

ఈ వారం 'జమీ రైతు' లో సణుగుడు శీర్షికలో ప్రచురించిన నక్సలైట్లు పాధించెమిటి? వ్యాసం చాల బాగుంది. యువకులకే కాక నక్సలైట్లకు కూడా కనువిప్పు కలిగించే వ్యాసమిది. కడప జిల్లాలో బాంబుల రాజ్యం తర్వాత జమీ రైతులో వచ్చిన మరో బుల్లెట్ ఇది. మున్ముందు కూడా పత్రికలో ఇటువంటి వాడి వేడి వ్యాసాలు రావాలని ఆకాంక్ష.

-S. [illegible]

ఎన్టీఆర్ పై ఛార్జి షీటు పెట్టాలి

కాచిన చెట్టుకే రాళ్ల దెబ్బలు తప్పవన్నట్లు పార్టీలో పలు విముఖ భావనలున్నా అపమృతి సముద్రం దాటి కోట్ల ప్రభుత్వం ఒడ్డుకు చేరుకుంది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం

జనవాణి

అప్పా సప్పా ప్రపంచ బ్యాంకు నిధులు తెచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. తమ శక్తి మేరా ఇంకా కొన్ని పనులు చేసేందుకు ప్రయత్నిస్తున్నది. అటువంటి ప్రభుత్వం పై ఎన్టీఆర్ ఛార్జిషీటు విడుదల చేయడం ఏ మాత్రం బాగోలేదు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా వుండగా ఎదు కేసులలో ప్రాథమిక సాక్ష్యాధారాలు వున్నాయని హైకోర్టు అభిశంసిస్తే చలించని లేదు. చేసిన అభివృద్ధి అంతా రాళ్లు, కాగితాల పైనే. ప్రజలు తిరస్కరించి ప్రతిపక్ష నాయకుడిగా కూర్చో దెట్టినా బుద్ధి రాలేదు. ఈ నాలుగేళ్లలో ఆ పదవిలో కనీస నియమాలు పాటించక ఇష్టమొచారం ప్రవర్తించిన ఎన్టీఆర్ పైనే నిజంగా ఛార్జిషీటు పెట్టాలి. రాజకీయాలను సొంత సినిమాలుగా భావించే వ్యక్తి తీరును ప్రజలు గమనించి తగిన శాస్తి చేయాలి.

- ములుమూడి జనార్దనరావు

సికింద్రాబాదు

గ్రంథాలయం బాగు చేయండి

నెల్లూరు నవాబు పేటలో ఉన్న శాఖాగ్రంథాలయం అత్యంత అధ్వాన్న స్థితిలో వుంది. మెయిన్ రోడ్డులోని ద్వారం మూసి వేసి పక్కదారి తెరవడం వల్ల కొత్త వారికి కనుక్కోవడం కష్టంగా వుంది. మహిళా పాఠకులు వెళ్లేందుకు మార్గంలో అత్యంగ పెరుగుతున్న రిక్షాలు, ఇనుప సామాన్ల అంగడి తాలూకు ఆక్రమణలు సమస్యగా వున్నాయి. ప్రశాంతంగా కూర్చొని చదవనీయకుండా పై నుంచి ఫ్లాబ్ పెచ్చులు వూడి క్రింద పడుతూంది. అంతంత మాత్రంగా వున్న భవనం క్రింద పార్కింగ్ బారుగాను అవ్వడం వల్ల ఇరుకు భవనంలో పాఠకులు పడరాని పాట్లు

కారవ 10 పేజీలో

మరుపూరు మనోవేదన

ఇందుకా స్వాతంత్ర్యం తెచ్చింది?

తొలివ పలిలో పలిన రచయిత కూ ప్రభుత్వ శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డి స్థాయం ఎందువల్లో 6 తెది ఫర మందిరంలో రగిలి పోయింది. నెది సమాజం. బాయికిలు, పనిచెప్పన్ను తీరుమస్తే ఇందుకా స్వాతంత్ర్యం తెచ్చిందన్న ఆవేశం వస్తుంది; వయోధారంలో ఏమి అనలేక, ఎదురు తిరగలేక మౌనంగా వున్నవున్నారాయన. ఆంధ్రప్రదేశ్ వాఙ్మయంలో జరిగిన స్వాతంత్ర్య సమర విప్లవ కవి గరిమెల్ల సత్యనారాయణ. పరిశోధక కవి రాహుల్ సాంకృత్యాయన్ శత జయంతి సభకు శ్రీ మరుపూరు ప్రధాన వక్తగా విచ్చేశారు. 'మాకొద్ది తెల్ల దొరతనం' అంటూ నెల్లూరు పట్టణంలో పాదుతూ గరిమెల్ల అరెస్టు అయ్యారు. కోర్టులో కూడ పాది సంవత్సరం శిక్ష పది, వుద్యోగం కూడ పోగొట్టు కున్నారు. అటువంటి దేశభక్త ఇపురుషుడంటే వుండని మరుపూరు ఆవేదన వ్యక్తపరిచారు. విఆర్. కళాశాలలో రీడర్ డాక్టర్ సి.వి. రామచంద్రరావు మాట్లాడుతూ ఒకరు స్వాతంత్ర్య సమరయోధులైతే మరొకరు సామాజిక స్పృహతో కూడిన సాహితీవేత్త, అయినా ప్రభుత్వం వీరి స్మృత్యంకంగా ఏకార్యక్రమం చేపట్టక పోవడం బాధాకర మంటూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. రాహుల్ సాంకృత్యాయన్ యొక్క రచనలు తమిళంలోకి అనువదించిన కవి ఎజి.యతిరాజులు సాంకృత్యాయన్ గూర్చిన పలు విశేషాలను కూలంకషంగా వివరించారు. 150 పైగా రచనలు చేసిన సాంకృత్యాయన్ రచనల్లో 'ఓల్గా పై గంగా' లో భారతీయ సారధ సంస్కృతిని ప్రపంచానికి చాటారు వీలువైన

'మానవతా వాదాన్ని చాటి చెప్పిన జాషువా'

మహాకవి జాషువా రచనలు మానవతా వాదాన్ని చాటి చెప్పి సామాజిక స్పృహ కలిగిస్తాయి; కరుణా రసాన్ని కవితల్లో కురిపించిన మనత ఆయనకే దక్కుతుందని ఇప్పటి ఎస్.సి.కార్పొరేషన్ ఎం.డి. ఒకప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు అన్నారు. 7 తేది టౌన్‌హాల్లో జరిగిన కవి గుర్రం జాషువా 98 వ జయంతోత్సవ సభలో అతిధిగా పాల్గొన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టిన జాషువా సమాజ శ్రేయస్సుకు చేసిన కృషి నిరుపమానం. ఆయన కావ్యాలు ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో వుంటారన్నారాయన. మాజీ రాజ్య సభ సభ్యురు శ్రీ కోట పున్నయ్య మాట్లాడుతూ జాషువా కారణ జన్ములు; ఆయన రచనలు సమాజంలో ఎంతో మార్పు తెచ్చినట్లు చెప్పారు. ఎస్.పి. శ్రీ టి కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సభలో రెవెన్యూ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ టి. సుధాకర రావు, జాషువా కవితా పీఠం వ్యవస్థాపక కార్యదర్శి వి. కరుణశ్రీ తదితరులు మాట్లాడారు.

కొరప 8 పేజీలో

నెల్లూరు సంగతులు

సమాచారాన్ని ప్రపంచానికి అందచేయబట్టే కేంద్ర సాహిత్య అకాడమీ సాహిత్య పురస్కారాన్ని పొందినట్లు చెప్పారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శ్రీ పున్నం బసవయ్య కూడా మాట్లాడారు. అనంతరం సామాజిక స్పృహతో కూడిన అభ్యుదయ కవితలు, పాటలు పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. కవితల పోటీల్లో నాగేంద్ర బాబు, కల్లూరు రహీం, కె. చంద్రమోహన రెడ్డి పాటల్లో టి. సుధాకర్, శ్రీనివాసరావు, కృష్ణయ్యలు విజేతలుగా నిలిచారు.

సణుగుడు

* నక్సల్లెట్లను మన వూరికి రమ్మని మీ అందరి తరపునా పిలుస్తున్నాను!

నక్సలైట్లను మన వూరికి పిలవాలని వుంది; రాచమర్యాదలతో స్వాగతించాలని వుంది. నా పిలుపు వెనుక ఉద్దేశ్యం ఏమిటో తెలిస్తే, ఎస్పి గారు కూడా అభ్యంతరం చెప్పక పోవచ్చు; ఒక్క ఎస్పి అనే ఏమి, జిల్లాలోని ఏ అధికారీ, ఏ పోలీసూ అభ్యంతరం చెప్పరు. లోలోపల మనసులో సంతోషిస్తారు కూడా! వెనుక నుంచి స్లైగ్గా సహకారం అందజేసినా ఆశ్చర్యం లేదు.

నక్సలైట్లు రాష్ట్రంలో ఎక్కడెక్కడో, ఏవేవో భవనాలు బాంబులు పెట్టి పేల్చేస్తున్నారు. ఆ వార్తలు చదివిన పుర్రల్లా నా కన్పిస్తుంటుంది - ఆ కామ్రేడ్‌లకు నెల్లూరు మీద ఎందుకు దయకల్గలేదా అని! నెల్లూరు టెలిఫోన్ ఎక్స్చేంజి భవనం వారి కళ్లలో ఎందుకు పడదం లేదా అని!

ఏ అధికారి వల్లా కావడం లేదు - ఈ దరిద్రపు గొట్టు టెలిఫోన్లను బాగు చేయడం; ఏ పార్టీ అందోళన వల్లా పని జరగడం లేదు - ఈ బొమ్మ టెలిఫోన్ల చేత మాట్లాడించడం; ఏ నాయకుడి చెవిలోనూ దూరడం లేదు - ఇనుప తుక్కుగా మారిన యంత్రాలను మార్పించడయ్యా అన్న అరణ్య రోదనం! రోజులు, నెలలు సంవత్సరాలు దొర్లి పోతున్నాయి. దేశం మొత్తం మన్మోహన్ సింగ్ గారి సంస్కరణల పుణుక విమాన మెక్కి ఛల్ మోహన రంగా అంటూ ఆకాశంలో చక్కర్లు కొడ్తుంది. కాని నెల్లూరీయులమైన మనం మాత్రం పలకని ఫోన్లతో తలలు బాదుకొంటున్నాం; పదొనిమిదో శతాబ్దానికి వెనక్కు తిరిగి రేపుతున్నాం. వాన పడితే ఫోన్ పని చేయదు - గుంటల్లో నుంచి నీళ్లు కారి,

డోలేంద్ర

కేబుల్లను తడిపేస్తుంది కనుక; ఎండ కాస్తే ఫోన్ల పని చేయవు - రోడ్డంతా కొత్త గుంటలు త్రవ్వి కేబుల్లను చిందర వందర చేస్తారు గనుక; గాలి వస్తే ఫోన్ల పని చేయవు - త్రుప్పు పట్టిన వైర్లు పుటుక్కున తెగిపోతాయి గనుక; సిబ్బంది డ్యూటీకి వస్తే ఫోన్లు పని చేయవు - మామూళ్లిచ్చే పెద్ద మనుషులకు దొంగ ఎస్‌టిడిలు

కొరప 8 పేజీలో

సుప్రీం కోర్టులో స్త్రీలోకానికి జరిగిన అన్యాయం!

న్యాయదేవత ప్రత్యక్షంగా దర్శనమిచ్చే, నిత్య పూజలందుకునే దేవాలయం సుప్రీం కోర్టు; అది ఇచ్చే తీర్పు శిలాశాసనం; దాన్ని ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. సామాజిక న్యాయం కోరే వారికెవరైనా చిట్టచివరి అవకాశం, తుట్ట తుది మజిలీ సుప్రీం కోర్టు. ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదాన్ని పరిష్కరించడమే కాదు - సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన ఒక తీర్పు భారతీయ మహిళకు తీరని, ఉపద్రవమైన చేటు తెచ్చేదిగా పరిణమిస్తున్నది. మహిళా లోకమంతా ముక్తకంఠంతో ఈ అన్యాయాన్ని సరిదిద్దమని సుప్రీం కోర్టునే అభ్యర్థించ వలసిన పరిస్థితి ఏర్పడింది.

కర్ణాటకలో పదిహేనేళ్ల క్రితం - 1978 లో ఒక నర్సును ఇద్దరు

మానభంగం చేసిన వారి పట్ల న్యాయమూర్తులు సానుభూతి ప్రకటిస్తే, మానభంగానికి గురైన మహిళకు ఏ న్యాయస్థానం న్యాయం చేకూరుస్తుంది?

ఎనభై కోట్ల భారత ప్రజల ప్రతకులను శాసించే శాసనాలు, చట్టాలు, విధానాలు, ప్రభుత్వ నిర్ణయాలను పరిష్కరించి, గిటురాయి పై పెట్టి పరిశీలించే పెద్దరికమూ ఆ ఉచ్చస్థాన న్యాయస్థానానిదే అయితే అటువంటి న్యాయదేవత పుట్టినింటా న్యాయానికి నిలువ నీడ దొరకకుంటే? అన్యాయం పై చేయి పాదిస్తే? ఎవరికి చెప్పుకోవాలి? ఎవరి నుంచి పాయం పొందాలి?

యువకులు దారుణంగా మానభంగం చేశారు. వారికి కర్ణాటక పై కోర్టు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. అప్పీలులో సుప్రీం కోర్టు ఈ శిక్షను ఏరు నుంచి మారేళ్లకు తగ్గించింది. మానభంగం జరిగిందన్న వేరాన్ని సుప్రీం కోర్టు న్యాయమూర్తులూ నిర్ధారించారు. ఇది తప్పేనని వారూ ఒప్పుకొన్నారు. అయితే పదిహేళ్లుగా '' పాపమా యువకులు అనుభవించిన మానసిక క్షోభ, పాంఘికంగా చెడ్డ పేరు'' లను పరిగణనకు తీసుకొని సానుభూతితో శిక్ష తగ్గిస్తున్నట్లు ప్రకటించారు న్యాయమూర్తులు. సుప్రీం కోర్టు తీర్పును ప్రశ్నించే హక్కు లేదని తెలిసినా అది కోర్టుధిక్కరణ నేరం క్రిందకు వస్తుందని తెలిసినా- ఈ తీర్పు విషయంలో మాత్రం న్యాయమూర్తులు ప్రదర్శించిన సానుభూతి అవాంఛనీయమైనదని చెప్పక తప్పదు. ఇద్దరు దుర్మార్గులు పదిహేనేళ్లపాటు తమ తప్పును ఒప్పుకోవడమే వారికి మానసిక నేరమైతే, ఆ నీచులు కత్తిచూపి తన శీలాన్ని చెరిచిన సంఘటన పట్ల ఆ యువతి ఇంకెంతటి మానసిక క్షోభ అనుభవించి వుండాలి? పాంఘికంగా ఎటువంటి అవమానకర పరిస్థితులను ఎదుర్కొని వుండాలి? ఆమె జీవితం ఎలాంటి ఆటుపోట్లకు గురై వుండాలి? ఆ దురదృష్ట కరమైన రోజును, ఆ అవమానకర, లజ్జాభరిత దుర్ఘటనను పదిహేనేళ్లపాటు వివిధ కోర్టులలో నివరించి చెప్పడానికి, మనసు మంచి చెరిపి వేయకుండా జ్ఞాపకాల పొరలలో దాచుకొని వుండడానికి ఆమె ఎంతటి సంక్లిష్టమైన చిత్తక్షోభకు గురైవుండాలి? సమాజం కాని, న్యాయస్థానం కాని, న్యాయ మూర్తులు కాని పానుభూతి ప్రదర్శించ వలసి వస్తే ఆ యువతి పట్ల చూపాలి కాని, ఆమె జీవితాన్ని నాశనం చేసిన కామాంధుల పట్ల జాలి పడడం న్యాయమా? సమర్థ నీయమా? సమంజసమా? ఆమెను మానభంగం చేసిన వారు యవ్వన దశలో వున్నారని, లింగిక పరమైన వాంఛకు వారు బానిసలైనారని, అందువలన వారి తప్పును సానుభూతితో అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. కామాంధతతో ప్రవర్తించడం ''తెలియక చేసిన తప్పుగా'' సుప్రీంకోర్టు భావిస్తే, అంతకంటే భారతీయ మహిళకు జరిగే అన్యాయం వేరొకటి వుండదు. ఈ ఇద్దరు నీచుల వయస్సు రేప్ జరిగే నాటికి 21,24 సంవత్సరాలు. అది 'పసితనం' ఎమాత్రమూ కాదు. శిక్షలో వారి యవ్వనం నానమాత్రంగా కోర్టు భావిస్తే, వారి క్రూరత్వం వల్ల జీవితమే పాడైన ఆ అభాగ్య మహిళకు ఏ కోర్టు న్యాయం చేకూరుస్తుంది? ఛిద్రమై పోయిన ఆమె పాంపరిక జీవనానికి, పాంఘిక గౌరవానికి ఏ కోర్టు నష్టపరిహారం చెల్లిస్తుంది?

మహిళా సంక్షేమం పట్ల మక్కువ గలవారందరికీ దిగ్భ్రాంతి కల్గించే తీర్పు ఇది. ఎక్కడో ఇద్దరు కామాంధులు శిక్ష తప్పించుకున్నారని కాదు- భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా వున్న వివిధ కోర్టులలో ఈ తీర్పు, అందులో వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఒక ప్రామాణిక ఉదాహరణగా స్వీకరించి బతడమే నిజమైన ప్రమాదం. ఇప్పటికే మానభంగం కేసులలో పోలీసు దర్యాప్తు జరిగి, కేసుదాఖలై, విచారణ జరిపి, నిందితులకు శిక్షవేయడం ఎక్కడో కాని జరగడం లేదు. ఘోరము, దారుణమైన మానభంగం నేరాలలో అభాగ్య మహిళలకు న్యాయపరమైన పానుభూతి లోపిస్తే, వారికి తీరని అన్యాయం జరుగుతుంది. మహిళా సంఘాలు

ఒక మహిళ

దీనిపై అందోళన జరిపి సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనానికి వివేదించి, జరిగిన పొరపాటును సవరించాలి. మహిళల పట్ల జరిగే అత్యాచారాల విషయంలో చట్టపరమైన, న్యాయపరమైన రక్షణ కోల్పోతే దేశంలో ఏ మహిళా గౌరవంగా బ్రతకలేదు.

కొట్లు అమ్మబడును

నెల్లూరు బ్రహ్మరోద్ధు గాంధీబొమ్మ వద్ద మంచి వ్యాపార కూతలలో పాయి విశ్వనాథ పాపింగ్ కాంప్లెక్స్ నందు పావురాములు అమ్మలయను వివరములకు

ఫోన్: 24137, 24227, 23196

త్రుటిలో ప్రమాదం తప్పించుకున్న సివి

ప్రభుత్వ విప్, సర్వేపల్లి శాసన సభ్యుడు శ్రీ సి.వి. శేషారెడ్డి త్రుటిలో ప్రమాదం తప్పించుకున్నారు. 8 తేది ముత్తుకూరు బస్టాండు సెంటర్లో ఎవరో అడ్డం వస్తే డ్రైవరు సడన్ బ్రేక్ వేయడంతో కారు యాక్సిల్ విరిగి పోయింది; కారూ అదుపు తప్పింది. జనం హాహాకారాలు చేస్తూ పరుగు పెట్టారు. అదృష్టం బాగుండి ఎవరికీ ఏ ప్రమాదమూ జరగలేదు. సివి కూడా క్షేమంగా బయట పడ్డారు. మాజీ కలెక్టరు, ప్రస్తుత ఎస్సీ కార్పొరేషన్ ఎం.డి. శ్రీ కె. రాజు కృష్ణాపట్నం పర్యటనలో పాల్గొనడానికి వెళ్తుండగా సివి.

కావలిలో పసల

జిల్లా మంత్రి శ్రీ పసల పెంచలయ్య 7 తేది యానాది రెడ్డి గారు టౌన్లో లేని నిరపాయకర ముహూర్తం చూసుకొని కావలి వెళ్లి వచ్చారు. అనారోగ్యంతో వున్న కెవి పరామర్శ పర్యటనోద్దేశ్యం; గెస్ట్ హౌస్లో కావలి అసంతృప్త జీవులు కొందరు మంత్రిని కలిసి వట్లుంది.

ట్రాఫిక్ మాస్టర్ప్లాన్ - కొన్ని మార్పులు

ఎస్పీ శ్రీ టి. కృష్ణ ప్రసాద్ రూపొందించిన ట్రాఫిక్ మాస్టర్ ప్లాన్లో ప్రజల సూచనల మేరకు కొన్ని మార్పులు చేశారు. మద్రాసు బస్టాండు నుంచి సుబేదారుపేట వరకు వన్ వే చేయాలన్న ప్రతిపాదన, బృందావనం రోడ్డు రిపేరు పూర్తయ్యే వరకు వాయిదా వేశారు. ఇందుకు 4 నెలల వ్యవధి పడుతుందని మునిసిపల్ ఇంజనీర్ల అంచనా. రైల్వే స్టేషన్ రోడ్డు వన్ వే ప్రతిపాదన విరమించారు. గాంధీ బొమ్మ నుంచి ఏసి బొమ్మ వరకు ట్రంకురోడ్డులో టూ వే పద్ధతునే వుంచుకున్నారు. అయితే ఇప్పుడున్న పద్ధతిలో కాకుండా, ఏసి బొమ్మ నుంచి గాంధీ బొమ్మ వన్ వేలో వాహనాలను అనుమతించాలని నిర్ణయించారు. రోడ్డు మార్జిన్లు పటిష్టం చేసి, విద్యుత్ స్తంభాలను వెనక్కి నెట్టాలని ఆయా శాఖలను కోరారు. ఎమ్మెల్యే జెకె రెడ్డి, పోలీసధికారులు, ఇతర శాఖల వారూ కలిసి జరిపిన సమావేశంలో ఈ నిర్ణయాలు అమలు జరిగాయి.

కోర్టుల బాయ్ కాట్

హై కోర్టు బెంచ్ కోరుతూ నెల్లూరు న్యాయవాదులు జరుపుతున్న కోర్టుల బహిష్కరణ ఇంకా కొనసాగుతూనే వుంది. నవంబరు 30 తేది వరకు బాయ్ కాట్ చేయాలని తాజాగా నిర్ణయించారు.

జర్నలిస్టుల ఆవేదన

నెల్లూరులో కొందరు

కొరవ 6 పేజీలో

ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్పించింది ఆ ధార చూస్తే!

జిల్లాను ముంచెత్తిన వాన

నెల్లూరు జిల్లాను మూడు రోజుల పాటు ముంచెత్తింది వాన. అరేబియా సముద్రంలో పుట్టిన వాయుగుండం కేరళ తీరం దాటి, టూటికోన్ ప్రాంతంలో భూమి పైన నిలబడి పోవడంతో దాని ప్రభావం అటు తమిళనాడునే కాక, ఇటు నెల్లూరు, రాయలసీమ జిల్లాలనూ తీవ్రారు చేసింది. 8 తేది రాత్రి తుప్పరగా ప్రారంభమైంది వాన. 9 తేది మంగళ వారం మధ్యాహ్నానికి కుండలతో క్రుమ్మరించినట్లు కురిసింది ఆ ధార చూస్తే - ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్పించింది. మంగళ వారం పట్టిన ముసురు ఈ రోజు (12 తేది) కాని వదలలేదు. మూడు రోజులు సూర్య భగవానుడి దర్శనం లేదు. నెల్లూరులో 35.6 సెంటీమీటర్ల వాన (14 పదన్లు) కురిసింది. ఇటీవలి కాలంలో ఇంత భారీ వర్షం ఎరుగము. మెట్ట తాలూకాలలోనూ మంచి వర్షం. వెంకటగిరి, దక్కిలి, మర్రిపాడు, వింజమూరు, రాపూరు వంటి ప్రాంతాలన్నిటిలోనూ కరువు తీరా పడింది. జిల్లాలోని వాగులు వంకలన్నీ పొంగి ప్రవహిస్తున్నాయి. పెన్నకు ఒక మోస్తరు వరద వచ్చింది. స్వర్ణముఖి, కాళంగి, కైవల్య, పైడేరు వంటి నదులన్నీ గట్లు వరుసుకొని పారుతున్నాయి. అన్ని చెరువులూ నిండాయి. కలుజాలు పారుతున్నాయి. నెల్లూరు, కనిగిరి, సర్వేపల్లి రిజర్వాయర్లకూ పూర్తి స్థాయి నీటి మట్టం వచ్చింది. సోమశిల కూడా నిండు గర్భిణి వలె కళకళ లాడుతూంది. 11 తేది రాత్రి వరకు 91.8 మీటర్ల లోతున నీరు వుంది; డ్యాంలో 11 వేల క్యూసెక్కుల నీరు వచ్చి కలుస్తున్నదట. నీటి మట్టం 93 అడుగులకు పెరిగితే దిగువకు వదల వలసి వస్తుంది. మొత్తం రిజర్వాయర్లో 32 టిఎంసిల నీళ్లు వున్నాయని అంచనా. నెల్లూరు, కోవూరు డెల్టాలకే కాక; కావలి కనుపూరు కాల్వల క్రింద ఇప్పుడు సాగులో వుండే ఆయకట్టు అంతటికీ పై ఏడాది వరకు నీటి కరువనేదే వుండదు. పెన్న ఆన కట్ట మీద 3 అడుగుల నీరు ప్రవహిస్తూంది. సోమశిల నుంచి అదనపు నీరు వస్తే అది వానే ప్రమాదానికి గురయ్యే లోతట్టు గ్రామాల ప్రజలను భారీ చేయిస్తున్నారు.

> **ఇంతటితో ఆగితే వరుణదేముడు కరుణించినట్లే!**

ఇది వానే తప్ప తుఫాన్ కాక పోవడంతో జన జీవితం పెద్దగా ప్రభావితం కాలేదు. జిల్లాలో ఇప్పటి వరకు పిడుగు పడి, ఇళ్లుకూలి, వాగులు దాటుతూ ప్రవాహంలో కొట్టుక పోయి 8 మంది మరణించారు. పెళ్లకూరు, దగదర్తి, కొట్రాయపాడు, డిసి పల్లి, నెల్లూరు టౌన్లోని గుర్రాల మడుగు సంగం, దక్కిలిలలో ఈ చావులు సంభవించాయి. 55 చెరువులకు గండ్లు పడినట్లు సమాచారం అందింది. కొత్తగా దాదాపు 30 కోట్ల వ్యయంతో మరమ్మత్తు చేసిన మలిదేవి, పైడేరు, నక్కల కాలువలకూ, పలు కూపలు చోట్ల గండ్లు పడ్డాయి. వెంకటగిరి ప్రాంతంలో ఎక్కువ భాగం చెరువులు తెగాయి. ఆలపటేరు డ్యాం కట్టలకు గండ్లు పడ్డాయి. ఫ్లడ్ బ్యాంకులూ తెగాయి.

ఎక్కువ నష్టం రోడ్లకు జరిగింది. జిల్లా వ్యాప్తంగా 75 గ్రామీణ రోడ్లు దెబ్బ తిన్నాయని అంచనా. నేషనల్ హైవే అయితే సర్వనాశనమైంది. అధికారుల అంచనా ప్రకారం 37 కిలో మీటర్ల జాతీయ రహదారి పనికి రాకుండా పోయిందట. కానీ కావలి నుంచి తడ వరకు రోడ్డు రోడ్డు మారిరి లేదు. ఎక్కడ చూసినా గుంటలే. పలు కాజ్వేలు దెబ్బ తిన్నాయి. నెల్లూరు టౌన్లో రోడ్లకు జరిగిన నష్టం కోటి పై మాటేనంటున్నారు మునిసిపల్ కమీషనర్ గారు.

టౌన్లోను, ఇతర చోట్ల మొత్తం 22 ప్రాంతాలు జలమయమైనాయి. పది వేల మంది చేత ఇళ్లు ఖాళీ చేయించారు. వానకు ఇళ్లు కూలిన వార్తలు పెద్దగా రావడం లేదు. తోటపల్లి గూడూరు మండలంలోని కొన్ని గ్రామాలలో, దక్కిలి ప్రాంతంలో మాత్రం గుడిసెలు నేలమట్టమైనా యంటున్నారు.

వ్యవసాయానికి సంబంధించి ఈ వాన భయపడినంత చెరుపు చేయలేదు. నారు మడులు మాత్రం మునిగి పోయాయి. వేసిన పైర్లు దెబ్బ తినలేదు. కోతకు సిద్ధమైన చెరకు అక్కడక్కడా నీటిలోనాని పోతున్నట్లు చెప్తున్నారు. నారు మడులు దెబ్బ తిన్న వారికి స్వల్ప కాలంలో కోతకు వచ్చే రాశి విత్తనాలు సరఫరా చేస్తామని వ్యవసాయ అధికారులు ప్రకటించారు.

ఇంతటితో వాన ఆగితే జిల్లాను వరుణ దేముడు కరుణించి నట్లే లెక్క. ఆ వాయుగుండం బంగాళా ఖాతంలో ఏర్పడి వుంటే

కొరవ 6 పేజీలో

BUMPER OFF SEASON & FESTIVAL DISCOUNT

Rs. 1100-00 AND MORE

BUY NOW

Kelvinator

90 / 165 / 310 Ltrs.



Authorised Sales & Service Dealer:

SAINATHAN & CO. NELLORE. Ph: 25078. Estd: 1939.

ఉత్తరక్రియలు

మా తండ్రి గారైన

పొన్నాల చిన్న పరెడ్డి గారు

5.11.93 శుక్రవారం రాత్రి 10.30 గంటలకు స్వర్గస్తులైనారు.

19.11.93 తేది శుక్రవారం నిలువు

20.11.93 తేది శనివారం ఎత్తురేవు

పొట్టేపాళెంలోని మా స్వగృహము నందు జరుగును.

కాన తెలియ పరచడమైనది.



పొన్నాల వెంకట శేషురెడ్డి

పొన్నాల వెంకట్రామిరెడ్డి

మరియు కుటుంబ సభ్యులు

26 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా

న్యూ అనిల్ బుక్ సెంటర్

నెల్లూరు వారి

సంచలనాత్మక సమర్పణ

పుస్తక మహోత్సవం - 93

శుభారంభం: చాచా నెహ్రూ జయంతి 14.11.93 ఆదివారం ఉ. 9 గంటలకు

ప్రారంభకులు: శ్రీ సతీష్‌చంద్ర, I.A.S., జాయింట్ కలెక్టర్

ప్రాంగణం: శ్రీమతి దొడ్ల పద్మావతమ్మ మహిళా గ్రంథాలయం సాయిబాబా గుడి దగ్గర, నెల్లూరు

అక్షర జ్ఞానం చేస్తుంది; అజ్ఞాన తిమిర సంహారం
న్యూ అనిల్ బుక్ సెంటర్ అందిస్తున్నది సుమధుర పుస్తక సుమహారం

సాహితీ ప్రియులకు - పుస్తక ప్రియులకు
మా హృదయ పూర్వక స్వాగతము

దావా నోటీసు

నెల్లూరు సబార్డినేట్ జడ్జి వారి కోర్టులో

O.S.No.205/92

కొండపల్లి రత్నమ్మ - వాది

Vs

స్వామి ప్రభావతి - ప్రతివాది

To, శ్రీమతి స్వామి ప్రభావతి, W/o పూర్ణచంద్రరావు, 13/255, మంత్రరాజువారి వీధి, నెల్లూరు. అనువారికి. వాది పై నెంబర్లు దావా పరిహార నిమిత్తం మీమీద దావా దాఖలు చేసినందున, మీరు 19-11-93 తేదిన ఉదయం 10గం.లకు పైకోర్టులో హాజరై, మీకుగల ఆక్షేపణలు తెల్పుకోనియెడల, మీ పరోక్ష మందు పైదావా తీర్మానించబడును.

వాయిదా: 19-11-93

డి.హనుమంతరావు,
వాది తర్పు అడ్వకేటు.

హేతువు నోటీసు

(V/o.21R.22 CRC)

నెల్లూరు సబార్డినేట్ జడ్జి వారి కోర్టులో

E.P.No.59/89

O.S.No.119/76

సుదర్శన్ చిట్‌ఫండ్స్,నెల్లూరు. Rep.By its బ్రాంచి మేనేజరు -DHR

Vs

Md.రఫీవుద్దీన్ వగైరాలు -JDRలు

To,

(R1)శ్రీ Md.రఫీవుద్దీన్, S/o. S.A.ఖుద్దూస్, డోరునెం.11/317,

(R2)శ్రీమతి కరీమున్నిసాబేగం, W/o Sk.ఇస్మాయిల్, డోరునెం. 11/371,

(R4)శ్రీ Md.అమీనుద్దీన్ సాబ్జాన్, S/o K.మహబూబ్ షరీఫ్, డోరునెం.11/317

(R5)శ్రీమతి రహీమున్నీసా, W/o S.A. ఖుద్దూస్, డోరునెం.11/317

(R6)కుమారి రహమతున్నీసా, S/o K.మహబూబ్‌షరీఫ్, డోరునెం. 11/317,

(R7)శ్రీయక్బాల్ భాషా, డోరునెం 11/816,

(R8)శ్రీమతి ప్యారీజాన్ W/o. యక్బాల్ బాషా, డోరు నెం., 11/816, సంతపేట, నెల్లూరు. అనువారలకు

DHr పై నంబర్లు ఈ బాకీ గాను మీ స్థిరాస్తులను యాలంకు కోరి పై E.P. పెట్టినందున, మీకు హేతువు నోటీసుకు వాయిదా అగు 3.12.93 తేదిన ఉదయం 10 గంటలకు మీరు పై కోర్టులో హాజరై, మీకు గల ఆక్షేపణలు తెల్పుకోని యెడల, మీ పరోక్షమందు పై E.P. తీర్మానించ బడును.

వాయిదా: 3.12.93

డి. హనుమంత రావు,
DHr తరఫు అడ్వొకేటు.

ఇంజనీర్లు

మొదటి పేజీ కొరవ

హైవే శాఖ ఇంజనీర్లు దాన్ని వెరల్పు చేశారు. అంతే- దాని బ్రతుకు కిల్లా తెల్లవారింది. సౌత్ స్టేషన్ అండర్ బ్రిడ్జి అయినా- క్రింద డ్రైనేజి పైపులున్నాయి. కాబట్టి, అవి పగిలి బ్రిడ్జిని స్వంగా చేశాయని సరిపెట్టుకోవచ్చు. ఆత్మకూరు బస్టాండు క్రింద ఏ డ్రైనేజి పైపులూ లేవు అయినా వెల్లువే. మన ఇంజనీర్ల అమోఘమైన తెలివికి, అద్వితీయమైన ప్రతిభకు తార్కాణాలీ బ్రిడ్జిలు రెండు. వాటిని చూసిన వారి కెవరికైనా సందేహం కలుగుతుంది. ఆర్‌అండ్‌బిలో, నేషనల్ హైవే శాఖలో పనిచేసే ఇంజనీర్లు నిజంగా బిఇ డిగ్రీ చదివారా? లేక ఎక్కడో పట్టా కొనుక్కొని వచ్చి నౌకరికి చేరారా అని ! వారు నిజంగా చదివి వుంటే మాత్రం వారికి చదువు చెప్పిన ప్రొఫెసర్లు సిగ్గుతో తలదించు కోవాలి; ఆ కాలేజిలు తలుపులు మూసుకోవాలి. ఇటువంటి బరుద్దాయిలు, అసమర్థుల పాపానికి మొత్తం హైవేలో నడిచే వారంతా శిక్ష అనుభవిస్తున్నారు. వాన తగ్గిన తర్వాత, 11 తేది ఉదయం ఫైరింజన్లు పెట్టి నీళ్లు తోడి ట్రాఫిక్‌ను వదిలారు. వన్‌టౌన్, టుటౌన్, మధ్య లింకు ఏర్పడింది. హైవే లారీలేకాదు-- రిక్షాలు, సైకిళ్లతో సహా టౌన్‌లో తిరిగే వాహనాలు పడిన బాధ అంతింత కాదు. విజయమహల్ లెవల్ క్రాసింగ్‌ను, రద్దీకి భయపడి అధిక సమయం మూసివుంచేశారు. రైలు కట్ట దాటి రిక్షా ఎక్కడం తప్ప వేరే మార్గాంతరం లేక పోయింది.

టౌన్‌లోని రోడ్లు ఈ వాన దెబ్బకు తీవ్రాతిపోయాయి. పత్తేఖాన్ పేట నుంచి టిటిడి వరకు రోడ్డు అన్న రూపే లేదు. పెళ్లలు పెళ్లలుగా వూడిపోయి గుంటలు పడి పోయింది. కాలువలు కాలువలుగా కోసుక పోయింది. అప్పటికి లారీలు, బస్సులు తిరగలేదు కాబట్టి ఆమాత్రం; లేకుంటే - ఇంకెంత దరిద్రంగా తయారై వుండేదో! రెండు నెలల క్రితం పత్తేఖాన్ పేట నుంచి పోలీసాఫీసు కూడలి వరకూ వేస్తుండిన రోడ్డుపై వార్త వ్రాస్తే, తారు స్ప్రే చేస్తున్నారని, కంకర రాళ్లు తడపను కూడా తడపడం లేదని వ్యాఖ్యానిస్తే ఇంజనీర్లు ఉడుక్కున్నారు. ఇప్పుడు పోయి చూడండి ఆ రోడ్డు పరిస్థితి. సింధూర నర్సింగ్ హోం దగ్గర బ్రద్దలు బ్రద్దలైపోయింది. తక్కిన భాగంలోనూ గుంటలు పడ్డాయి. ఆ కంట్రాక్టరెవరో కాని, అతగాడి నైపుణ్యానికి జోహార్లు చెప్పాలి. ఒక్క వానకే లేచిపోయేట్లు రోడ్డు వేస్తుంటే చూస్తుండిన ఇంజనీర్లను ఏమి చేయాలి? ఏ చట్టం క్రింద శిక్షించాలి? శిక్షించేదెవరు? ఒక్క అధికారి కూడా ఈ దుర్మార్గంపైన కనీసపాటి విచారణకూ ఆదేశించ లేక పోయాడంటే- పైనుంచి క్రింద వరకు కాంట్రాక్టర్ కాళ్ల దగ్గర తోకలూపుకుంటూ, అతడువిసిరే బిస్కట్లు తింటున్న వారిగానే పరిగణించాలి కదా? ఛీ!ఛీ!

పడుచుపెళ్లాం

మొదటి పేజీ కొరవ

తాకి, తరించే మహద్భాగ్యం కల్పించారు. వీటన్నింటి ద్వారా తెలుగుదేశంలో తన సతీమణి స్థానం ఏమిటో చెప్పకుండానే అర్థమయ్యేట్లు చేశారు ఎన్టీఆర్.

ఈ పరిస్థితి కనిపెట్టి చంద్రబాబు నాయుడు సర్దుకొన్నారు. లక్ష్మీపార్వతి కాదంటే ఇంట్లో, పార్టీలో కూడా తన బ్రతుకు హీనాతి హీనమై పోతుందని భావించిన బాబు ఆమెను ప్రసన్నం చేసుకొనే కార్యక్రమంలో నిమగ్నమై పోయారు. "అమ్మగారు" అన్న సంబోధనతో ఆమె నీడన తిరుగు తున్నారు. రక్తకన్నీరులో నాగభూషణం చెప్పినట్లు, పదవి వుండాలే కాని ఎవర్ని వదులు కోవడానికైనా, ఎవర్ని ఎట్లా కొలవడానికైనా సిద్ధపడే నాయకులే కదా రాణించేది? ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి వ్యర్థ పదాలను పట్టుకొని వూగు లాడితే పదవులెట్లా వస్తాయి మరి!

వెంకటేశ్వర రావు మాత్రం ఈ పరిస్థితితో రాజీ పడలేక పోతున్నారు. లక్ష్మీపార్వతిని రాజకీయాల్లోకి తెస్తే తాను పార్టీకి దూరమై పోతానని హెచ్చరిక పంపి, అలుక పాన్పు ఎక్కాడట అయన. పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగుతాయా? తాటాకు చప్పుళ్లకు కుందేళ్లు బెదుర్తాయా? ఎన్టీఆర్ ఆ అలుకను పట్టించు కోలేదు. లక్ష్మీపార్వతి కోసం తన పార్టీనే కాదు తన కుటుంబాన్నే త్యాగం చేసే స్థితికి వచ్చేశారాయన. తను, తన భార్య చెప్పినట్లు నడుచు కున్న వారే పార్టీలో వుండాలని, అది ఇష్టం లేని వారు బయటకు వెళ్లి పోవచ్చునని ఆయన తన అల్లుడికి తిరుగు హెచ్చరిక చేశారు.

• రాజమండ్రి, నల్గొండ సభలలో తనను చూడడానికి జనం విరగబడి

రాజమండ్రి, నల్గొండ సభలలో తనను చూడడానికి జనం విరగబడి వచ్చినట్లు భావిస్తున్న లక్ష్మీపార్వతి చాలా ఉత్సాహంగా వున్నారు. పార్టీ కార్యాలయాలలో జరిగే కార్యకలాపాలన్నీ ఎప్పటికప్పుడు తనకు తెల్పాలని, జిల్లాల నుంచి వచ్చే నాయకులందరూ తనను కలవాలని ఆదేశాలు జారీ చేశారామె. అందువల్ల ప్రతి ఒక్కరూ వచ్చి ఆమె దర్శనం చేసుకొని, కాళ్లకు మ్రొక్కి వెళ్తున్నారు. ఆమె పోటీ చేయడానికి తగిన నియోజక వర్గం గురించి ఎన్టీఆర్ ఆరా తీస్తున్నారు. ఇద్దరల్లుళ్లను పార్లమెంటుకు పంపి, అర్ధాంగిని అసెంబ్లీకి నిలబెట్టి గెల్పించుకోవాలని ఆయన తలంపు.

జిల్లా వార్తలు

(7 పేజీ కొరవ)

అయినా దానిలో శీనయ్య ఎన్ని కోట్ల విలువైన భవనాలు కట్టించాడని? రోడ్డుకు రెండు వైపులా ఒక కిలోమీటరు పొడవునా అవే. ఆ అనవాయితీ కుమారుడికి అబ్బినట్లుంది.

అర్లపడియ మెజిస్టీరియల్ దర్యాప్తు

ఉదయగిరి తాలుకా అర్లపడియ పోలీసు కాల్పులలో ఒక బాలుడు మృతి చెందిన సంఘటనపై కావలి ఆర్‌డిఓ శ్రీమతి వాణీశంకర్ 9 తేది మెజిస్టీరియల్ దర్యాప్తు జరిపారు.

నెల్లూరు ముచ్చట్లు

(5 పేజీ కొరవ)

దినపత్రికల జర్నలిస్టుల మధ్య జరుగుతున్న రాద్ధాంతం పట్ల గత వారపు మా వార్త జర్నలిస్టులకు బాధ కల్గించి నట్లుంది. ఆ రభసకు కారకులైన వారెవరో పేర్లు చెప్పనందువల్ల, జర్నలిస్ట్ లందరూ జనం దృష్టిలో ఎగతాళి పాలై పోతున్నారని; వ్రాసేదేదో, పేరు పెట్టి వ్రాయమని జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి.ఎస్. వెంకట సుబ్బయ్య కోరుతున్నారు.

దినపత్రిక విలేఖరు లందరూ "అటువంటి" వారని మా ఉద్దేశ్యం కాదు; జనమూ అట్లా భావించరు. "ఆ కొందరి" లో ఇప్పుడైనా మార్పు వస్తే అందరికీ మేలు.

పోలీసు స్టేషన్‌లో అక్రమ నిర్బంధం

మద్రాసుకు చెందిన తన భర్త సెల్వరాజ్‌ను నెల్లూరు క్రైం పోలీసులు పన్నెండు రోజుల నుంచి అక్రమంగా నిర్బంధించి నందుకు నిరసనగా తాను ఎస్‌పి కార్యాలయం ఎదుట తన బిడ్డలతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని సెల్వరాజ్ భార్య తాంద్ర ఈశ్వరమ్మ హెచ్చరించింది. సెల్వరాజ్ నెల్లూరులో షణ్ముగం అనే బంగారు నగల వ్యాపారికి కొంత అప్పు వున్నాడట. అది వసూలు చేసుకోవడం కోసం పోలీసుల సహాయంతో మద్రాసుకు వెళ్లి సెల్వరాజ్‌ను పట్టి తెచ్చారు. తప్పు చేసిన పోలీసులు ఇప్పుడు తప్పించుకోలేక, మెజిస్ట్రేట్ ఉత్తర్వులకు భయపడి అతడ్ని స్టేషన్లు మారుస్తూ త్రిప్పుతున్నారు.

వ్యక్తిగతమైన బాకీ వసూళ్లలో పోలీసులు ప్రమేయం కల్పించుకోవడం నేరం; జరిగిందానికి చెంపలేసుకొని సెల్వరాజ్‌ను వెంటనే విడిచి పెట్టండి!

వాన

(5 పేజీ కొరవ)

ప్రమాదం జరిగి వుండేది; అరేబియా సముద్రం కాబట్టి వట్టి వానతో సరి పెట్టింది. మాల్దీవుల దగ్గర ఏర్పడిన మరొక వాయుగుండం వల్ల రుతు పవనాలు ఉధృతంగా వచ్చే అవకాశం వుందని వాతావరణ శాఖ అంచనా. మూడు నాలుగు రోజులు తెరిపి ఇస్తే, వెల్లువ నీరు తగ్గితే, మళ్లీ వాన పడినా అంత ప్రమాదం వుండదు. వ్యవసాయానికి చేటు కాబోదు.

నెల్లూరు	356.7 మి.మీ
కోవూరు	343.4 మి.మీ
కోట	339.4 మి.మీ.
ముత్తుకూరు	297.8 మి.మీ.
వెంకటాచలం	287.5 మి.మీ.
చిల్లకూరు	280.8 మి.మీ
కొడవలూరు	260.2 మి.మీ
బుచ్చి	243.2 మి.మీ
అల్లూరు	232.8 మి.మీ
దక్కిలి	232.6 మి.మీ
వాకాడు	215.6 మి.మీ
పెళ్లకూరు	213.9 మి.మీ
టి.పి. గూడూరు	202.8 మి.మీ
నాయుడుపేట	196.7 మి.మీ
బాలాయపల్లి	185.4 మి.మీ
విడవలూరు	185.0 మి.మీ
పొదలకూరు	184.6 మి.మీ
కావలి	181.1 మి.మీ
అనంతసాగరం	179.8 మి.మీ
ఓజిలి	166.6 మి.మీ
చేజర్ల	162.4 మి.మీ
గూడూరు	158.3 మి.మీ
సూళ్లూరుపేట	143.0 మి.మీ
సీతారామపురం	144.1 మి.మీ
చిట్టమూరు	132.8 మి.మీ
సైదాపురం	116.0 మి.మీ
ఉదయగిరి	99.6 మి.మీ.
వింజమూరు	92.1 మి.మీ
దగదర్తి	89.2 మి.మీ.
కలిగిరి	71.7 మి.మీ.
ఆత్మకూరు	70.0 మి.మీ
జలదంకి	53.2 మి.మీ
కొండాపురం	53.2 మి.మీ
ఇందకూరుపేట	30.0 మి.మీ
వెంకటగిరి	30.2 మి.మీ.
ఎ.ఎస్.పేట	25.0 మి.మీ
మర్రిపాడు	5.9 మి.మీ

బలాది లేహ్యం

నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్ ప్రెషరు, మొదలగు వ్యాధుల పై పని చేయును. జీర్ణశక్తి, రక్తపుష్టి లభించు ఉత్సాహమును కలిగించును.

200 గ్రాముల సీసా రూ. 40/- మా పేరు ప్రశస్త ఆయుర్వేద ఔషధములు లభించును.

జనార్దన ఆయుర్వేద ఫార్మసి

4/607, ఉస్మానసాహెబ్‌పేట

నెల్లూరు - 524 002.

సానుభూతి

నా శ్రేయోభిలాషి, నిష్కలంకుడయిన అడ్వొకేటు శ్రీమాన్ దాచేపల్లి చలపతి రావుగారి అకాల మరణం పట్ల తీవ్ర విచారం వెలిబుచ్చుతున్నాను. వారి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాను.

రోటేరియన్ గునుపాటి వేణుగోపాల్

కండ్లేరు డ్యాంను కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు కలిసి కండ్లేటిలోనే ముంచేసేట్లున్నారు!

ఒక్క వానకే కూలిన కాంక్రీటు గోడలు

లక్షలాది ప్రజల భవిష్యత్తును లక్షలకు పణంగా పెట్టిన స్థానిక అధికార్ల అవినీతితో వున్నతాధికార్లూ భాగం పంచుకొని తూనీ రూతనట్లు పూరుస్తున్నా. ప్రకృతి ధరించలేక దాన్ని

డి బెడ్ స్టోరేజి సైడు వాల్స్ కాంక్రీటుతో కట్టిన రెండు నెలలకే వాన ధాటికి నిలువలేక పేక మేడల వలె కూలి పోయాయి; 50 లక్షల నిధులు గుటకాయస్వాహా.

బట్ట బయలు చేసింది. కండలేరు డ్యామ్‌లో ఎనిమిదవ పాయింట్ వద్ద నీళ్లు నిలువ చేయను డి బెడ్ నిర్మాణాన్ని చేపట్టారు. 30 లక్షల మేర ఎస్టిమేట్ కూడా వేసారు. ఈ పనిలో 18 లక్షల రూపాయల మేర స్వయమయ్యే సైతు గోడల పనిని కూడా కలిపారు. నిరాటంగా పని చేస్తే లోపాలు కనిపెడతారని కాలేలు ఆగ మేఘాల మీద ఏప్రిల్‌లో మొదలు పెట్టి జూన్ నెలలోనే పూర్తి చేసి పారేశారు. చేపట్టిన రెండు పనులలోనూ ఎస్టిమేట్లు స్థాయిలోనే అవినీతి వుంది. ఈ లక్ష్యాల్లో పూర్తికావలసిన గోడల విలువ 18 లక్షలుగా చూపారు. చివరి కొచ్చినపుడు ఈ ఈరు లక్షల పని చేయలేదు. కాంక్రీట్ గోడలని పేరేకాని, ఇసుకతో కట్టిన పెచ్చుక గూర్లకున్నంత శక్తికూడా వాటికి లేదు. అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి గోడల సొమ్ము శుభ్రంగా తినేశారు ; సిమెంట్ అమ్మేశారు. అక్టోబర్ నెల చివరి వారంలో కురిసిన వర్షాలకు అందరి భాగోతం బట్ట బయలయ్యింది. సైతు గోడలు కుప్ప కూలి పోతే, డి బెడ్‌కు వాడిన కాంక్రీట్ మొత్తం పెచ్చులుగా వూడి పడి పోయింది. 50 లక్షల మేర విలువైన ప్రజాధనం నీటి పాలయ్యింది. తప్పును కప్పి పుచ్చుకోనేందుకు అధికారులు ఇది తాత్కాలిక పని మాత్రమేనని బుకాయిస్తున్నారు. ఇంతకు ముందు కూడా నీటి స్టోరేజి నిర్మాణాని కంటూ పని చేయకుండానే కొన్ని లక్షల రూపాయలు ఇలా పాపం తలా పిడికెడన్నట్లు అధికారులు, కాంట్రాక్టర్లు పంచుకొన్నారట. పనిలో నాణ్యత లోపించడం వల్లే గోడలు కూలి పోయాయన్న విషయం వాస్తవం; విచారణ జరిగితే దొంగలు బయట పడతారని, ఇది చిన్న విషయమేనని అధికార్లు కొట్టి పారేస్తున్నారు. కలక్టర్ గారు తీరికున్న రోజు ఒక సారలా డ్యామ్‌కు వెళ్లి పరిశీలించి వస్తే బాగుంటుంది.

మరో కుంభకోణం

డి బెడ్లు సైతు వాల్సు పనిలో తిన్న కమీషన్ కండలేరు అధికార్లకు చాలలేదు. అందువల్లే వారు మరో మాష్టర్ ప్లాన్ వేశారు. ఇంతకు మునుపు డ్యామ్ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు తమ వాహనాలు కట్ట మీద రాక పోకలు సాగించను తాత్కాలికంగా మట్టి రోడ్లు వేసుకొన్నారట. అధికారు లిప్పుడు సరుు రోడ్లు పని కంటూ రెండు లక్షల రూపాయల ఎస్టిమేట్ తయారు చేసి రాబట్టుకొన్నారట. డి బెడ్ కుప్పకూలిన విషయం పరిశీలించడానికి వచ్చే ఉన్నతాధికారుల భద్రుకోసం ఈ పద్ధు అని వారు చెప్పుకుంటున్నట్లు తెలిసింది. ఈ విధమైన పనికి పాల్పడిన అధికార్ల పై విచారణ జరిపి శిక్షలు వేయకుంటే కండ్లేరు డ్యాం కండ్లేటి నీటిలోనే కొట్టుకుని పోతుంది.

చిట్టేడు గెస్ట్‌హౌస్‌పై హైకోర్టు ఆదేశం

స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి చిట్టేడులో అతిథి భవనం నిర్మాణానికి మంజూరు చేయించిన నిధులను వాడుకు తరలించుక పోతున్నారంటూ, కోవూరు ఎమ్మెల్యే శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టు స్టేఆదేశాలు జారీ చేసింది. తుది విచారణ జరిగే వరకు నిధులు తరలించ కూడదని ఉత్తర్వు చేసింది. ప్రసన్న కుమార్‌రెడ్డి ఈ కేసులో ప్రభుత్వము, కలెక్టర్‌లతో పాటు నేదురుమల్లి జనార్దనరెడ్డిని కూడా ప్రతివాదిని చేశారు.

శ్రీనివాసుల రెడ్డి గారికి ఎందువల్లనో చిట్టేరుపై అపరిమిత

జిల్లా వార్తలు

మోజు వుండేది. ఒక్క ఇల్లు కట్టించదక్కడ ; త్రాగడానికి నీళ్లు కూడా లేవు. నిజంగా ఇది చిట్టడివే.

కరవు 6 పేజీలో

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము

దర్గామిట్ట -నెల్లూరు-4

వేలం ప్రకటన

నెల్లూరుజిల్లా, నెల్లూరుటౌన్, దర్గామిట్టలో వెంచేసివున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము గాలిగోపురం ముందు భాగములో కొబ్బరికాయలు మరియు పూజా ద్రవ్యములు అమ్ముకొను హక్కులకై 19.11.93తేది శుక్రవారం సాయంత్రం 6-00గంటలకు సదరు ఆలయ కార్యాలయం వద్ద ఎండోమెంట్సు వారి సమక్షములో బహిరంగ వేలంపాట జరునబడును.

పాట షరతులు

1. ఈ పాట హిందూ దేవాదాయ-ధర్మాదాయశాఖ అధికారివారి మంజూరు ఉత్తరువులకు లోబడి వుండును.
2. ఏ కారణము తెలుపకయే పాట నిలుపుటకు, వాయిదా వేయుటకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ వారికి అధికారము కలదు.
3. పాట కాలము 10.12.93 తేది నుండి 9.12.94 తేది వరకు అనగా ఒక్క సంవత్సరము మాత్రమే కాలపరిమితి ముగిసిన వెంటనే వేరే నోటీసుతో నిమిత్తము లేకుండా పాట కాలపరిమితి పూర్తిగా అగునట్లు నిర్ణయం.
4. పాటలో పాల్గొను వారు ప్రథమ ధరావత్తు రు1000/-లు ముందుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను.
5. ఏ కారణము తెలుపకనే ఏ వ్యక్తినైనను పాటలో పాల్గొన కుండా నిలుపదల చేయుటకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ వారికి అధికారము కలదు.
6. అంగీకరించబడిన పాచ్చు పాటదారుడు పాట ముగిసిన వెంటనే పాట మొత్తములో 1/3వంతు చెల్లించ వలయును. మిగిలిన మొత్తం పైకము 10.12.93 తేదిన చెల్లించి రశీదు పొందిన మీదటనే అంగడి పెట్టుకొనవలెను.
7. పాచ్చు పాటదారు ధర్మకర్తల మండలి నియమములకు బాధ్యుడై వుండవలెను. కొబ్బరికాయలు-పూజా ద్రవ్యములు ఆలయ కొట్టునందే అమ్ముకొన వలయును.
8. పాచ్చు పాట ఆమోదించబడిన పాటదారు మాత్రమే పై వ్యాపారము చేసుకొనవలయును. ఇతరులకు సబ్‌లీజు ఇవ్వకూడదు. ఇట్లు ఇచ్చిన యెడల వేరే నోటీసుతో నిమిత్తం లేకుండా వారిపాట రద్దు పరచబడి చెల్లించిన మొత్తము పైకము దేవస్థానమునకు అపరాధము క్రింద జమ కట్టుకొనబడి తిరిగి వేలం పెట్టబడును, వేలంలో రావడే నష్టమును పాచ్చు పాటదారు నుండి రాబట్టుకొనే నిర్ణయం.
9. పాట ముగిసిన వెంటనే పాచ్చు పాటదారుని ధరావత్తు మినహాయించి మిగిలిన వారి ధరావత్తులు వెంటనే వాపసు యిచ్చి వేయబడును.
10. మిగిలిన విషయములు ఆలయ కార్యాలయము పని చేయు వేళలలో వచ్చి తెలిసికొన వచ్చును.
11. పై షరతులు ఒప్పుకొన్న వారే పాటలో పాల్గొనవలెను.

గమనిక: శ్రీ అమ్మవారికి మొక్కుబడులుగా వచ్చిన చీరలు, రవికలు ప్రతి శుక్రవారము సాయంత్రం 6 గంటలకు బహిరంగ వేలం వేయబడును.

కె.వి. రాఘవ రెడ్డి, ఛైర్మెన్

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము,దర్గామిట్ట - నెల్లూరు - 4.

కాంగ్రెస్ ఆశలు చావలేదనడానికి ముత్తుకూరు సభ నిదర్శనమా?

ముత్తుకూరులో నిర్మించబోయే ఆర్టిసి బస్‌స్టేషన్ భవనానికి 5 తేది సాయంత్రం మాజీ ముఖ్యమంత్రి కీ ఎస్.జనార్దనరెడ్డి శంకుస్థాపన చేశారు. వీరు లక్షలలో కట్టాలనుకున్నారు. దీన్ని; స్థానిక ప్రజలు మరిన్ని సౌకర్యాలు అడగడంతో ఎస్టిమేషన్‌ను 8 లక్షలకు పెంచారు. దాదాపు ఆరేళ్ల నుంచి స్థల వివాదంతో పెండింగ్‌లో వుండిన ఈ బస్టాండుకు అప్పటికైనా విముక్తి కల్పించి సంతోషదాయకమే.

శంకుస్థాపన తర్వాత అక్కడే పెద్ద బహిరంగ సభ. కోపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షించారు. నిర్వహణ భారమంతా ఎమ్మెల్యే ఎ.వి. శేషారెడ్డిది. సర్వేపల్లి నియోజక వర్గ సమస్యల చిట్టాసంతటినీ విప్పి రదివారు శేషారెడ్డి. రొయ్యల చెరువుల పల్ల తలెత్తే సమస్యలు ప్రస్తావించారు. కృష్ణాపట్నం థర్మల్ స్టేషన్ వచ్చేప్రమాదాన్నారు. ఈ బాలగేళ్లలో నియోజక వర్గానికి తాము చేయగల్గిన, తన శక్తికి తగిన పనులన్నీ చేశానని చెప్పారు.

ఇల్లమంత్రి శ్రీ పసల పెంచలయ్య. ఇచ్చిన ఇళ్లు పూర్తిచేస్తే కొత్తవి ఎన్ని ఇవ్వడానికైనా రెడీ అన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామరెడ్డి, గూడూరు పట్రా ప్రకాశరావు, సర్పంచ్ దయాసాగర రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు శ్రీ వెమారెడ్డి

ఆర్టీసి బస్ స్టేషన్ సభకు అసంఖ్యాకంగా జనం వచ్చారు!

వెంకటకృష్ణారెడ్డి శ్రీ ఆసం వివేకానందరెడ్డి తదితరులంతా మాట్లాడారు. చివర్న జనార్దనరెడ్డి ప్రసంగం సుదీర్ఘంగా సాగింది. కాక్మీర్‌లోని దర్గా సమస్య నుంచి ముత్తుకూరులోని బస్టాండు సమస్య వరకు అన్నిటినీ ప్రస్తావించారు.

సభకు హాజరైన జనసంఖ్య విశేషమైనది. ముత్తుకూరు వంటి చిన్నగ్రామంలో అంత జనం రావడం ప్రత్యేకంగానే గమనించాలి. కాంగ్రెసంటే జనంలో ఇంకా మమకారం చావలేదని, ఎన్నికల ఆశ ఇంకా కొట్టుమిట్టాడు తూనే వుందని దీని భావమమో!

* * *

సాయంత్రం సభకు ముందు జనార్దనరెడ్డి ఉదయం నుంచి సర్వేపల్లి నియోజక వర్గంలోని పలు గ్రామాలు సందర్శించాడు. కాంగ్రెస్ కార్యకర్తలందరినీ పలకరించి, ఉత్సాహం కల్పించడానికి పెట్టుకున్నట్లుంది కార్యక్రమం.

తుమ్మగుంట అయ్యప్ప మహోత్సవం

తుమ్మగుంట అయ్యప్ప స్వామి ఆలయంలో 27 తేది శని త్రయోదశి అభిషేక పుత్సవం, 28 తేది కృతిక వారి ప్రదర్శనం, అఖండ పూర్ణిమ, కార్తిక పౌర్ణిమ సందర్భంగా జరుగును. కనుక భక్తులను భారీగా రమ్మంటున్నారు ఆలయ నిర్వాహకులు.

శివారెడ్డి పద్యాలు

పొదుపు లక్ష్మి

పొదుపు లక్ష్మి సభకు, ప్రాద్దున్నెదయుచేసి
కార్లో తాను జిల్లా కలకటేరు
అప్పు ఋప్పు గావు ఆశిస్సు లందించె
పొదుపు లక్ష్మి కింక కొదువ లేదు!

పొదుపు లక్ష్మి పైకి పోతుందిరానురాను
పలుదికాల పైకి ప్రాకుతుంది
ఆంధ్రదొరతనమ్ము అనుకుంటెకాంచేది
పూనుకుంటె మనకు లేని దేంది!

కూలినాల కిటోక కొంగు బంగారము
పొదుపు లక్ష్మి, ఊరిపోతె రాదు
ఆంధ్ర దొరతనమ్ము అవకాశమిచ్చింది
మంచిదైమ పోతె మళ్ళిరాదు!

అమ్మలక్కలార అప్ప చెల్లెల్లార
కొంత బెట్టుకొని, కొంపదీసి
మొగుడు చేతికిస్తె మొదటికోమోసమ్ము,
పట్టు విడుపు మీకు ప్రతిది తెలుసు!

అంతోయింతోయిచ్చిఅరపేదలనుమిమ్ము
చదువు సాము నేర్పి సాకుతుంది
ఇండియాదొరతనమ్ము, ఈనగ్నసత్యాన్ని
కాదనేది ఎవరు?కాకపోతె!

పేదసాదలంటె ప్రేమ వాత్సల్యమ్ము
అంత ఇంత కాదు ఆదరణమ్ము
పార్టీ యెట్టిదైన, పరవాల గుడ్‌బాయె
జి.ప్రసాదు, కాదు చిన్నవాడు!

జిల్లా కలెక్టరు

కలకటేరు వచ్చి కరచాలనము జేసి
సమ్మటొగ్గ కవిని సత్కరించె
పొదుపు లక్ష్మి సభలో, యిది
సుప్రభాతమ్ము
యిది శుభోదయమ్ము యింతెవాలు!

ఎంత మంది రాల ఎందరెందరు బోల
జిల్లా కలకటేర్లు నెల్లూరుకు,
నీతి నిష్ఠనీవరు వరుపెళి
నూర ట్రాసుబెట్టి తూచనెలవు!

దూరా బారం బోజా
సారాయి దుకాణం బెడత సంపాదిస్తా
మారాజా నౌత మారుతి
కారు గొంట కారులోనె కాపురముంటా!

బిచ్చగాళ్ళు

ఆర్థికంగా కవిని అగచాట్ల బడుతుంటె
కొంపగోడు లేక కుములు తుంటె
వలిగి చస్తూ వుంటె నాచుట్టుమూగెరు
బిచ్చగాళ్లు, ఒకటే రచ్చ రాపిడి!

పచ్చి గూండలెవరో!

పైట కొంగుబట్టి పల్లీకు హైరోడ్లో
గుంజులాడు పచ్చి గూండలెవరో,
ముద్దు బెట్టుకొని ముచ్చట్లు బడవచ్చు
పాఠకులకు మీకు ప్రతిది తెలుసు;

ఐనమడుగు రాధాకృష్ణ

ఎన్నికల్లో లోట్లు ఎన్నున్న ఐనమడుగు
నీదె రాధాకృష్ణ, నింగిబ్రాకె
కొంత వరకు బెటరు కొట్లాట పోట్లాట
తప్పు గాదు -దీన్ని తరచరాదు!

భాగవతము

ఎంత కాలమైందొ ఏనాడు పుట్టిందో
బమ్మెర పోతరాజు భాగవతము
ఎక్కడుందొయిప్పుడువి మూలదాగిందొ
కానరావడంల కళ్ళు పొరలు!

సణుగుడు

(4 పేజీ కొరవ)

కల్పి, మనలోటి బడుద్దాయిల బిల్లులు పెంచే పనిలో బిజీగా వుంటారు కనుక; సిబ్బంది డ్యూటీకి రాకుంటె కూడా ఫోన్లు పని చేయవు - ఏ పరికరమూ తనంతట తానుగా తన పని చేసుకొని పోయే స్థితిలో వుండదు కనుక! వెరసి నెల్లూరు ఫోన్లు పని చేసే దినాలు .. తప్పు తప్పు క్షణాలు. ఏడాదికి పదో, పన్నెండో!

మన టెలిఫోన్ ఎక్ఛేంజి వుంది చూశారా - దాని ఘనత వర్ణించడం నాతరమే కాదు - దాన్ని పుట్టించిన అబ్బ తరమూ కాదు. బ్రిటీషు వారు పోతు, పోతూ ఓటెక్కబోయినసమయంలో తన సామానులో నుంచి చెత్త క్రింద ఏరి విసిరి పారేసిన ఇనుప తుక్కును, భద్రంగా సేకరించి ఈ భవనంలో అలంకరించి పెట్టారా అని అనుమానం వస్తుందప్పు డప్పుడు! తాత ముత్తాతల కాలం నాటి దూరశ్రవణ యంత్ర పరికరాలు చూడాలని ఎవరికైనా కుతూహ... ...టే వారు నేరుగా నెల్లూరు వచ్చేయవచ్చు. ఇంతకు మించిన మ్యూజియం ప్రపంచంలో మరెక్కడా లేదని ప్రతి నెల్లూరు పౌరుడూ సగర్వంగా, ఛాతి ఉప్పొంగేట్లు ఫీలై పోవచ్చు.

నెల్లూరు జిల్లాలో నియోజక వర్గ భాగం కల్గిన ఎమ్పీలు ముగ్గురున్నారు; ఒక మాజీ ముఖ్యమంత్రి వున్నారు; ఒకరికిద్దరు మంత్రులున్నారు; ఎమ్మెల్యేల సంగతి చెప్పనే అవసరం లేదు; జాతీయ స్థాయి పదవిలో వున్న ప్రతిపక్ష నాయకుడూ ఒకరున్నారు. దిష్టి బొమ్మల వల్లనైనా ఏదైనా వుపయోగం వుంటుందేమో కాని - ఈ నాయకులనబడే వారి వల్ల జిల్లాకు విసమెత్తు ప్రయోజనం వుంటే ఒట్టు. వీరిలో ఏ ఒక్కరు మనసు పెట్టి పని చేసి వుండినా నెల్లూరుకు ఎలక్ట్రానిక్ టెలిఫోన్ ఎక్ఛేంజి రావడం, ఫోన్లు బాగు పడడం ఎప్పుడో జరిగి వుండేవి. ఒక్క టెలిఫోన్లనే కాదు - మన జిల్లా నాయకుల వల్ల మన ...ల్లాకు జరిగిన, జరుగుతున్న జరగబోతున్న లాభం అంటూ ఒక్కటుంటె ఒక్కటి ఎవరైనా చూపగలరా? పెద్ద పెద్ద పదవుల్లో మన జిల్లా వారున్నారని మనం మురిసిపోవడం తప్ప, ఎందుకీ నాయకులు?

నాయకులు చేయలేని పనిని, సక్సెల్లైట్లైనా చేస్తారన్న ఆశతోనే వారిని మన పూరికి రమ్మని పిలవాలను కోవడం! వారు వచ్చి, మన టెలిఫోన్ ఎక్ఛేంజిని బాంబులతో పేల్చి వేస్తె ఎంత బాగుంటుంది? ఆ శని అక్కడితో వదిలి పోతుంది. కనీసం కొత్త ఎక్ఛేంజి కట్టేటప్పుడైనా పని చేసే పరికరాలు వస్తాయన్నది నా ఆశ. పీపుల్స్ వార్ కామ్రేడ్‌లకు మూడున్నర లక్షల సింహపురి జనాభా తరఫున ఇదే నా ఆహ్వానం. మీరు రాండి - మీ కోసం సింహపురి నగర ద్వారాలు తెరిచి, రంగు రంగుల దీపాలతో, సుగంధ పుష్పాలతో టౌన్‌ను అలంకరించి పెడ్తాం; మిమ్మల్ని టాపులేని జీపు ఎక్కించి వీధి వీధి త్రిప్పుతాం; పోలీసుల గురించి మీరేమీ వర్రీ కాకండి - వారు ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్క పోయిన వాహనాలను విడిపించడం లోనో, పర్యటనలో వున్న వివిఐపి కార్లకు బందో బస్తు ఏర్పాటు చేయడంలోనో, దొంగల నుంచి దండుకున్న మామూళ్లను వాటాలుగా పంచు కోవడంలోనో బిజీగా వుంటారు. వారికి మిమ్మల్ని పసిగట్టి, పట్టుకునే తీరిక, ధైర్యం వుండను కాక వుండవు. అంతగా ఏ కానిస్టేబిలో పొరపాటున అడ్డం వస్తె మీ ప్రాణానికి మా ప్రాణం అడ్డం వేసి, మీ చుట్టూ దడి కట్టేస్తాం. డైనమేట్లకు కొరతేమీ లేదు - మా కండ్లేరు డ్యాంలో వాననీళ్లకు నానిపోతూ దండిగా వున్నాయి; అంతగా చాలకుంటే కడప మా పొరుగు జిల్లానే - ఎమ్పీలు, ఎమ్మెల్యేల ఇళ్లలో స్టాక్ వుండే నాటు బాంబులు తెప్పిస్తాం; ప్రజల కోసం బాంబులు వాడడానికి వారెప్పుడూ వెనుకడుగు వేయరు. కనీసం మీ పుణ్యమా అని మా టెలిఫోన్ ఎక్ఛేంజి బ్రద్దలై పోతె- మాకు మనశ్శాంతి లభిస్తుంది! ప్రభుత్వం మీద కసి తీర్చుకున్నా మన్న తృప్తి మీకు వుంటుంది; ఉభ యాత్రా లాభమే! రండి కామ్రేడ్‌లూ, రండి!

నెల్లూరు సంగతులు

(4 పేజీ కొరవ)

బంగారు శిల్పులకు ఇళ్లు

నెల్లూరు టౌన్‌లోని వంద మంది బంగారు పని వారలకు రేపు 14 తేది ఎమ్మెల్యే జె కె రెడ్డి ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు పంచి పెట్ట బోతున్నారు. వీరికి మూడేళ్ల నుంచి ఇళ్ల స్థలాలు ఇచ్చేస్తున్నామని ఆశ పెడుతున్నారట; ఇచ్చింది లేదు. ఇప్పటికైనా కోరిక నెర వేరుస్తున్నందుకు నెల్లూరు జిల్లా బంగారు నగల శిల్పుల సేవా సంఘం అధ్యక్షుడు శ్రీ పట్నం జగన్నాథం అధికారులందరికీ థ్యాంక్స్ చెప్తున్నారు.

ఇదే సందర్భంలో కొందరు వికలాంగులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వబోతున్నారు. వీరిదీ మూడేళ్ల పై నుంచి పెండింగ్‌లో వున్న పంపకమే వికలాంగుల తరఫున పిసి రెడ్డి గారు ధన్యవాదాలు చెప్తున్నారు.

ఎపియుఎస్ టీచర్ల సభ

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నెల్లూరు జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం 7 తేది జరిగింది. జిల్లా కార్యదర్శి శ్రీ ఎస్.వి. చలమయ్య అధ్యక్షించారు. ఇందుకూరు పేట మండల కార్యదర్శి శ్రీ ఎస్. కె. నజీర్ భాషా తీర్మానాలు ప్రవేశ పెట్టారు.

అక్షరాస్యత కార్యక్రమంలో పాల్గొన్న టీచర్లకు సెలవులు ఇవ్వాలని, సర్వీసున్న వారికి రు. 1550 లు స్కేలు ఇవ్వాలని, ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ఖాలీలు భర్తీ చేయాలని తీర్మానించారు.

ఎస్‌సి లాయర్లకు శిక్షణ

న్యాయ విద్య నభ్యసించిన హరిజన, గిరిజన వెనుకబడిన తరగతులకు చెందిన వారికి అర్మినిష్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో ప్రభుత్వం ఉచిత శిక్షణ ఇస్తున్నది. ఆసక్తి కల్గిన వారు సోషల్ వెల్ఫేర్ శాఖ నుంచి వివరాలు పొందవచ్చు. దరఖాస్తుకు తుది గడువు - డిసెంబరు 7 తేది.

బిఇడి పరీక్షలు

నెల్లూరు బిఇడి కాలేజి విద్యార్థులకు 15 తేది నుంచి థియరీ పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు వాయిదా పడలేదని ప్రిన్సిపల్ శ్రీ ఎ. శ్రీనివాసులు తెలియ జేస్తున్నారు.

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

కలెక్టరు గారికి మా మనవి ఏమంటే -యుద్ధం వల్ల ప్రత్యేక బండి వెయ్యడానికి వీలులేదంటారేమో? ఆదిపోనీయండి. నెల్లూరు పడుగుపాడుల గుండా ఉత్తర దక్షిణం పొయ్యే ప్యాసింజర్లు, ఎక్స్‌ప్రెస్లు, గూడ్సు ట్రెయినులు బోలెడున్నవి. వాటి అన్నిటికి ఒక బోగీ క్యారేజి తగిలించి నెల్లూరు, పడుగుపాడులలో వదిలి పెట్టేట్లు ఏర్పాటుజేస్తే యీ ప్రయాస చాలా తగ్గిపోతుంది. రైల్వేకి బోలెడు డబ్బు వస్తుంది. ప్రయాణీకుల శ్రమ తగ్గుతుంది.

లేదా -రైల్‌కారు నొకదాన్ని ఏర్పాటు జేస్తె పడుగుపాడుకు గూడా వెళ్ల నక్కరలేకుండా ఏటి అవతల ఒడ్డున దింపితే చాలు. -ఈ సౌకర్యం ఏదన్నా చేసి పుణ్యం కట్టుకోమని ప్రార్థన.

గోవిందు రెడ్డి పాళెం కోడి పెంచెలు అతని భార్య పడవకు వస్తుంటె ఆవల వొడ్డున, రైల్వే బ్రిడ్జి క్రింద పోయినాడన్న కారణంతో అతనికి బూడ్సు తన్నులు బయనెట్ పొడుపు తగిలింది. పడవకు పోవాలంటె బ్రిడ్జి దారిన పోవాలె. పోతె యీ శాస్తి. తామిట్టి ప్రయాణ సౌకర్యం చేసినారంటె యీలాంటి బాధలెన్నో తప్పిపోతవి.

కాలేజీ ఫస్టు గ్రేడ్

దీన్ని గూర్చి గత సంవత్సరం పెద్ద తుఫాను రేగి నిల్చిపోయింది. తిరుగా దీని విషయంలో రాజాగారు గూడా సుముఖులుగా నున్నట్టు వింటున్నాము. కమిటీ వారు గూడ పెద్దగుటు ముందు నడిచి తిరుగా యీపారి ప్రయత్నించండి. వేదాంతాచారి గారి హస్తం గూడా యీమాటు ముందుకు చాచవచ్చును.

సమయం గూడ మంచిదిగానే వుంది. వెనక మధ్యావస్తానికి వచ్చిన ఆక్టింగ్ వైస్ చాన్సలరే తిరుగా చార్జీ తీసుకోబోతున్నాడు.

కమిటీ వారు తిరుగా ప్రయత్నించి ఏమైనా కృషి ఫలిస్తుందో చూడడం అవసరమని మా యభిప్రాయం.

పంచాంగము

అనూరాధ కార్తె

14 తేది ఆదివారం నెహ్రూ జన్మదినం
19 తేది శుక్రవారము అనూరాధ కార్తె ప్రారంభము.

ముహూర్తములు

19 తేది శుక్రవారము ఉదయం 9.28 గంటలకు ఉపనయన వివాహ గృహారంభ వ్యాపార ప్రారంభములకు ధనుః లగ్నమున రాత్రి 11.6 గంటలకు కర్కాటక లగ్నమున గృహ ప్రవేశ వివాహములకు సుముహూర్తములు కలవు.

నవంబరు తిథులు

కార్తీక శుద్ధ

తే 14 ఆది పాడ్యమి రా.గ. 1.27 వ
తే 15 సోమ విదియ రా.గ. 11.46 వ
తే 16 మంగళ తదియరా.గ. 10.20 వ
తే 17 బుధ చతుర్థి రా.గ. 9.22 వ
తే 18 గురు పంచమి రా.గ. 8.50 వ
తే 19 శుక్ర షష్టి రా.గ. 8.42 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ

నెల్లూరు సబార్డినేట్
జడ్జి వారి కోర్టులో
I.A.No.1290/92
O.S.No.205/92

కొండపల్లి రత్నమ్మ -పిటిషనరు/వాది
Vs
స్వామి ప్రభావతి
-రెస్పాండెంటు/ప్రతివాది

To:
శ్రీమతి స్వామి ప్రభావతి,
W\o పూర్ణచంద్రరావు,
13/255, ముత్తరాజువారి వీధి,
నెల్లూరు. అనువారికి

పిటిషనరు

పైనెంబరు దావా బాకీగాను మీ తాలూకు పిటిషను పెద్యాలు దాఖలా స్థిరాస్తిని అలుజప్తుమికోరి పై పిటిషనును పెట్టినందున, మీరు 19-11-93 తేదిన ఉదయం 10గం.లకు పై కోర్టులో హాజరై, మీకు గల అక్షేపణలు తెల్పుకొని యెడల, ఎక్సుపార్టీగా తీర్మానించ బడును.

వాయిదా: 19-11-93

డి.హనుమంతరావు,
పిటిషనరు వాది తరపు అడ్వకేటు.

సినిమా సినిమా సినిమా సినిమా సినిమా సినిమా సినిమా సినిమా సినిమా సినిమా సినిమా

హిందీలో తెలుగు హీరోలు

మహేష్‌భట్ దర్శకత్వంలో అల్లు అరవింద్ హిందీలో నిర్మించే ''అందిలమైన'' చిత్రంలో చిరంజీవి సరసన జాహేచన్నా నాయిక. ''ప్రతిబంధ్'' ఆతర్వాత గూండా'' అనంతరం చిరంజీవి నటించే తృతీయ హిందీ చిత్రమిది.

హిందీలో సురేష్ ప్రొడక్షన్స్ డి.రామానాయుడు నిర్మించే ''దొంగమొగుడు'' చిత్రంలో వెంకటేష్ ద్విపాత్రధారి. ''ఆజారి'' అనంతరం వెంకటేష్ నటించే ద్వితీయ హిందీ చిత్రమిది.

మాలాశ్రీ సొంత డబ్బింగ్ చిత్రం

వెంకటగిరి వాస్తవ్యురాలు, గతంలో వాణిశ్రీ మేకప్‌మాన్ మాధవయ్య కథ, స్క్రీన్‌ప్లే సమకూర్చిన ఒక కన్నడ చిత్రాన్ని ''సాహసి'' పేరుతో మాలాశ్రీ తండ్రి హరిహర పాండే తెలుగులో రన్ చేస్తున్నారు. ఇందులో మాలాశ్రీ, కవిత, సునీత, వజ్రముని, జగదీశ్ నటించారు. దర్శకత్వం: సాయి ప్రకాష్.

జయసుధ, లక్ష్మి ''తోడికోడళ్ళు''

డి.రామానాయుడు నిర్మించే ''తోడికోడళ్ళు''లో సురేష్ సరసన ఇద్దరు నాయికలు ఉంటారు. చంద్రమోహన్, మురళీమోహన్, సుధాకర్‌రాజు, చలపతిరావులతో పాటు తోడికోడళ్ళుగా జయసుధ, లక్ష్మి నటిస్తున్నారు. రచయితలు పరుచూరి సోదరులు కూడా రెండు విశిష్టమైన పాత్రలను ధరిస్తారు. దర్శకత్వం: బాపయ్య సుబ్బారావు.

పబ్లిక్ రిమార్క్‌తో ఆగ్రహం

ఆ హీరో అనుభవజ్ఞుడే. డైలాగ్స్ చెప్పడంలోనూ ఘనుడే. కాని, హైదరాబాద్‌లో ఒక రద్దీ ప్రదేశంలో షూటింగ్ పెట్టుకున్నప్పుడు చూడవచ్చిన వారిలో ఒక అర్భకుడు ఏదో అన్నందుకు ఆ హీరో ఆగ్రహించి. ''పోవో'' అని అరిచి, ఇక అక్కడ షూటింగ్‌లో పాల్గొనడానికి నిరాకరించారు. ఆహీరో తన డైలాగ్‌ను సరిగ్గానే చెప్పారు. ఒకసారి కెమెరా ఆర్క్స్‌వల్ల, మరో సారి ట్రీట్ జరిగినందునా, ఇలా నాలుగైదు సార్లు ఏవేవో అంతరాయం కల్గినందుకు ఐదుసార్లు రీటేక్ చేయవలసి వచ్చింది. కాని, షూటింగ్ చూడడానికి వచ్చిన ఆ అర్భకుడికి ఈ కారణాలు తెలియక ''ఎంది ఈహీరో డైలాగ్‌లు తప్పుగా చెప్తున్నాడు!'' అనడం ఆ హీరో చెవులకు సోకింది. అంత మందిలో తనసలా ఒకడు వెక్కిరించడం భరించగలడా? అందుకే 'పోవో' అని ఆ స్పాట్‌లో షూటింగ్‌ను క్యాన్సిల్ చేయించారు.



భైరవద్వీపంలో రోజా

''వళ్లు చూపడం తప్ప ఏ కాదని అమ్మమ్మ చెప్పింది''!

''రఫ్‌కాట్ ప్రొడ్యూసర్స్ అండ్ డైరెక్టర్స్‌కు పొరుగింటి పుల్లకూర రుచి. దక్షిణ భారతంలో అందమైన తారలు ఎందరో ఉండగా అత్యధిక పారితోషికం చెల్లించి, బొంబాయి తారలను బుక్ చేసుకోవడం ఎందుకో? మన దగ్గర లేనిది వాళ్ళ దగ్గర ఏం ఉందని? వాళ్ళలా నేనూ అర్ధ నగ్నంగా నటించడానికి సిద్ధమే. ఉన్నది చూపించడంలో తప్పేమీ లేదని మా అమ్మమ్మ కుండబద్దలు కొట్టింది. ఈ విషయంలో ఆమె, నేను ఒకటే. ఎటొచ్చీ అందుకు విరుద్ధం మా అమ్మ మాత్రమే. ''అంది ఐశ్వర్య.

దర్శకుడవుతున్న అక్కినేని వెంకట్

అక్కినేని నాగేశ్వర రావు పుత్రుడు వెంకట్ ఇంతవరకు చిత్ర నిర్మాతగానే అందరికీ తెలుసు. ఇపుడు నుంచి తనయుడు డైరెక్టర్ హోదాలోనూ వ్యవహరించ నున్నారు. ఈ చిత్రంలో జగపతిబాబు హీరో. వెంకట్ దర్శకత్వంలో తండ్రి నాగేశ్వర రావు నటించే కాలం కూడా ఆట్టే దూరంగా లేదేమో!

''అ ఆ ఇ ఈ''

జంధ్యాల దర్శకత్వంలో నవతా కృష్ణంరాజు ''ప్రేమాయ నమః''గా ప్రారంభించిన చిత్రాన్ని ''అ ఆ ఇ ఈ'' గా పూర్తి చేశారు. ''అ=అతడు,ఆ=ఆమె,ఇ=ఇతరు,ఈ=ఈమె'' అని జంధ్యాల వివరించారు. వరుణ్‌రాజ్, అంజలి, అచ్యుత్, శ్రీకాంత్, వెలు, రంగనాథ్, మాతన ప్రసాద్, శ్రీలక్ష్మి, ఆలపాటి లక్ష్మి పాత్రధారులు. సంగీతం: రాజన్ నాగేంద్ర.

మన రాష్ట్రంలోనూ శాటిలైట్ కార్యక్రమాలు

హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ పత్రికాధిపతి ఆధ్వర్యంలో రష్యానుంచి ప్రసారం అయ్యే శాటిలైట్ ద్వారా తెలుగు కార్యక్రమాలు ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇందుకోసం ఇప్పటికే ఆరేడు పందల తెలుగు సినిమాల తక్కువ రేట్లకు కొనుగోలు చేయబడ్డాయి కూడా. కనీసం రెండు వేల తెలుగు సినిమాల హక్కులు పొందాక ఏడాదిలోగా తెలుగు కార్యక్రమాలు ప్రసారమవుతాయి. హాంకాంగ్ నుంచి ప్రసారమయ్యే 'జీ టివీ' కార్యక్రమాలలో తెలుగు చిత్రాల ప్రసారానికి కొంత సమయం కేటాయించబడిన విషయం విజ్ఞులకు విదితమే. రష్యా శాటిలైట్ నుంచి ప్రసారయ్యే ''సన్ టి.వి'' కార్యక్రమాలు తమిళులను ఉద్ధరుతలూగిస్తూ, దూరదర్శన్‌కు పోటీగా నిలబడింది. సినిమాకు సంబంధించిన వార్తాపత్రికా చక్కని సీరియల్స్, నాటికలు, ఇంటర్వ్యూలు వగైరా ఎన్నో అంశాలు ఈ 'సన్ టివీ'లో ఉన్నాయి. తెలుగులో కూడా ఇలాంటి శాటిలైట్ ప్రసారాలు మొదలైతే దూరదర్శన్‌కి కాక విదేయి లైబ్రరీలకు, కేబుల్ టి.వి లకు కూడా దెబ్బే. పోగమిస్తున్న విజ్ఞాన శాస్త్రంలో ఎలక్ట్రానిక్స్ మీడియా మిక్కిలి శక్తివంతమైనది. దీని ప్రభావం తెలుగు చిత్ర పరిశ్రమ మీద కూడా కంతో ఇంతో ఉంటుంది!

శారద, విజయశాంతి ''అత్తాకోడళ్ళు''

శారద అత్తగా, విజయశాంతి కోడలుగా శ్రీ అనుపమా ప్రొడక్షన్స్ కాట్రగడ్డ ప్రసాద్ నిర్మించే చిత్రానికి శరత్ దర్శకుడు. రచన: ఓంకార్.

చచ్చు కథ, పుచ్చు కథనం, చూసే వాడికి శిరోభారం

రౌడీ మొగుడు

''రౌడీ మొగుడు'' చిత్రంలో మోహన్‌బాబు, విజయశాంతి, వాణిశ్రీ, వైవిజయ, కోటశ్రీనివాస రావు, నగేష్, బ్రహ్మానందం, బాలయ్య వంటి పేమపేమాలైన నటీనటులు నటించారు. పేరున్న దర్శకుడు ఎ.మోహన గాంధీ దర్శకత్వం వహించారు. పేరు మోసిన పరుచూరి బ్రదర్సు స్క్రీన్ ప్లే, మాటలు వ్రాశారు. అయినా చిత్రం నీరసంగా తయారైంది. ఇందుకు ముఖ్య కారణం ఎం.డి. సుందరం వ్రాసిన కథ చచ్చుగా వుండటం, కథనం అధ్వాన్నంగా మారటం. కొమ్ములు తిరిగిన నటవర్గం వున్నా, మాసాలు మెలిదిప్పే సాంకేతిక నిపుణులున్నా, కథలో పసలేనప్పుడు కథనంలో విసురు లోపించినప్పుడు చిత్రం సోదిలోకి రాకుండా పోతుందనేందుకు తాజా రుజువు రవికిశోర్ నిర్మించిన ''రౌడీ మొగుడు'' చిత్రం.

ఈ నాటి సమాజంలో రౌడీల విలయం ఎక్కువ కావటం వల్లనేమో 'రౌడీ'' అనే పదం జతగా సినిమాల పేర్లు మితిమీరి పోతున్నాయి.

ఈ చిత్రం పేరులోనే గాక ముఖ్యమైన మూడు పాత్రలు గూడా ''రౌడీ'' అనే పదం జోడించుకున్నాయి. మొదటిది హీరోకాళి పాత్ర(మోహన్‌బాబు) ఇతను రౌడీకాళి. టైగర్ కాళి అనే బిరుదు కూడా వుంది. రెండవది హీరో తల్లి కమల పాత్ర(వాణిశ్రీ) ఈమె రౌడీ తల్లిగా పుట్టి, మూడవది హీరోయిన్ రాణి. (విజయశాంతి) ఈమె రౌడీ రాణిగా ముస్తాబై.

ఈ రౌడీల చేతులకు, నేటికి పూర్తి పనివుండాలి కాబట్టి వీరికి ముగ్గురు విరోధులు తయారవుతారు. సర్వాయుడు అనే నియంత, అతని అనుచరులైన శ్రీకాకుళం (కోట),పోలీస్ డియస్పీ(కెప్టెన్‌రాజు) - వీరే ఆ ముగ్గురు విరోధులు. అంటే విలన్లు. ఈముగ్గురి తలలను నరికించేందుకు కమల తన కుమారుడైన కాళిని చిన్న తనం నుంచి రౌడీగా తయారు చేస్తుంది. కాని కాళి భార్య రాణి అతణ్ణి మంచి వాడిగా మలిచేందుకు ప్రయత్నిస్తుంది. ఆ కారణంగా కమల, రాణిల మధ్య యుద్ధం ప్రారంభమవుతుంది. విలన్ల ధాటికి తట్టుకో లేని రాణి చివరన కాళితో చేతులు కలిపి విలన్ల రుమ్ము దులిపేస్తుంది.

ఇది మామూలు పగ, ప్రతీకారంతో కూడుకున్న కథ. ఎక్కడా వైవిధ్యం కనుపించదు. చిత్రం మొదటి భాగమంతా బలహీనంగా సాగుతుంది. రెండవభాగంలో దృశ్యాలను ఎక్కువగా చొప్పించటంతో హడావిడి ఎక్కువగుతుంది.

తల్లి కమల కోరిక ప్రకారం ముగ్గురు విలన్ల తలలు తెగనేసేందుకు హీరో కాళి, తన ఇంటికి నేరం అంటకుండా ఇతరులను పురమాయించి హతమార్చటం వల్ల, హీరో పాత్ర కాస్త చప్పబడింది. ఉన్నంతలో తన చేతనైనంత చేశారు యీపాత్రలో మోహన్‌బాబు.

కాళి భార్యగా రాణి పాత్ర గుర్తింపు పొందుతుంది. భర్తను మంచి మార్గంలో నడిపే ప్రయత్నంలోను, అత్తను ఎదుర్కొన్న వాగ్యుద్ధంలోను చివరన ఉగ్రకాళిగా విజృంభించి విలన్లను చెండాడిన ఫైటింగుల్లోను విజయశాంతి ఈ పాత్రలో చక్కగా రాణించింది.

కాళి తల్లి కమల పాత్ర పగ, ప్రతీకారంతో జ్వలించేది. ప్రతీకారాగ్ని జ్వాలలతో పగవారిని దహించి వేసే రుద్రరూపంతో వాణిశ్రీ ఈపాత్రలో తన ఉనికిని రుజువు చేసుకుంది. ఈ ముగ్గురి నటన కొంత వరకు చిత్రానికి ఊపునిస్తుంది. కీరవాణి సంగీతం, పారి అనుమోలు ఫోటోగ్రఫీ కూడా మరికొంత రూపు చేకూరుస్తాయి. పరుచూరి బ్రదర్స్ మాటలను మూటలుగా కట్టి పతేశారు. కొన్ని చోట్ల ఈ మాటల బరువుని ప్రేక్షకులు భరించినా పోనుపోను ఆభారం భరించ లేక నతమతమవుతారు. నగేష్, బ్రహ్మానందాల హాస్యం ఆశించినంతగా పండలేదు. మూరు విలన్ల పాత్రలు గందరగోళంగా కనిపిస్తాయి. అసలు వారు ముగ్గురూ కలిసేందుకు కారణమేమిటి అనేది అర్థంకాని విషయం. కత్తియుద్ధాలు, కర్రయుద్ధాలు చిత్రం నిడివిని పెంచాయి. విసుగనిపిస్తుంది.

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

జనవాణి

(3 పేజీ తరువాయి)

పడుతున్నారు. ఈ విషయాలను గ్రంథాలయ శాఖ ఉన్నతాధికారులు పరిశీలించి మెరుగు పరచాలని మనవి.

నెల్లూరు -వై. శ్రీధర్ రెడ్డి

బస్సులు సరే - రైళ్లూ అంతేనా?

ఈ మధ్య ఆర్టీసి బస్సులకు డిపోలలో స్నానం చేయించడం లేదనేమో ఎక్కడ వీలైతే అక్కడ నీళ్లలోకి దూకుతున్నాయని ఈ సరి గంగ స్నానాల వల్ల అవి శుభ్రపడుతున్నాయి. కాని ప్రయాణీకులు మాత్రం ప్రాణాలు పోగొట్టు కొంటున్నారు. బస్సుల కంటే మేమేమి తక్కువవన్నట్లు రైళ్లు కూడా అలానే తయారవుతున్నాయి. ఇటీవల 'పినాకినీ ఎక్స్‌ప్రెస్' మద్రాసు నుంచి వస్తూ వెంకటాచలం వద్ద రెండుగా విడిపోయింది 7 తేదీ మద్రాస్ పోతున్న 'గూడ్స్' రాజుపాళెం వద్ద రెండుగా విడిపోయింది. విధి నిర్వహణలో ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరే వీటికి కారణం. క్రమశిక్షణ చర్యలు తీసుకొనేందుకు పై అధికార్లను యూనియన్లు, నాయకులు, కులాలు, వర్గాలను అడ్డం పెట్టుకుంటున్నారు. దీని వల్ల ఉద్యోగులకు పనిమీద భక్తి శ్రద్ధ పోయి ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. వీటిని ఎవరు సరిదిద్దాలి? ప్రజలే ఉద్యమించాలా?

నెల్లూరు -వనమాలి

శ్రీ నాధుడు చిత్ర వక్రీకరణ

ఎన్టీఆర్ 'శ్రీనాథ కవి సార్వభౌమ' చిత్రంలో ఆదిశక్తి పార్వతి దేవి ప్రవర్తనను అసభ్యంగా చిత్రీకరించి ఆ దేవతను అవమానించారు. శ్రీనాధుడు రచించిన 'హర విలాసము' చతుర్థాశ్వాసంలో గౌరీ కళ్యాణ ఘట్టంలో ఈశ్వరుడు కపట బ్రహ్మచారిగా పార్వతీదేవి తపస్సు చేసుకొంటున్న చోటుకు వచ్చి కపని తూలనాడుతాడు. అది భరించలేని పార్వతి దేవి తన చెలికత్తెలు జయ, విజయలను పిలిచి మెడ పట్టి గెంటను పోగా నిజస్వరూపం ధరించినట్లుంది. కాని ఈ సినిమాలో కపట బ్రహ్మచారితో కలసి పార్వతీదేవి చిందులేస్తుంది. ఆలింగనం కూడా చేసుకొంటుంది. ఆది శక్తిని గూర్చి ఈ విధమైన చిత్రీకరణ చేయడాన్ని ఆధ్యాత్మిక చింతన, సాహిత్య పిపాస కల్గిన వాళ్లు ముక్తకంఠంతో ఖండించాలి.

-పాలేటి కోటయ్య

నెల్లూరు

రాజకీయ వ్యామోహంలో లక్ష్మి పార్వతి

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని లక్ష్మి పార్వతి విమర్శించడం చూస్తుంటే దొంగతనం చేసిన వాడు పరిగెత్తూ పోతూ 'దొంగా...దొంగా' అని అరచిన చందాన వుంది. ఆత్మవిమర్శ చేసుకోవాల్సింది కాంగ్రెస్ కాదు; ఆమె! వివాదమైన వ్యక్తిగత ప్రవర్తన కల్గిన ఆమెకు ప్రజల ముందుకు వచ్చే హక్కు లేదు. దేశ సమైక్యత సమగ్రతలే ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్న కాంగ్రెస్ నాయకులను - స్వార్థంతో, వున్న బిడ్డలను వదలి వేసి వయస్సు మల్లిన వ్యక్తిని పెళ్లి చేసుకొన్న ఒక మహిళ విమర్శించడం తగదు. రాజకీయాలతో సంబంధం లేదంటూనే బహిరంగ సభలలో పాల్గొని ఉపన్యాసాలు దంచడం ఆమె రెండు నాలుకల ధోరణిని సూచిస్తుంది. మొన్నటి వరకు ఎన్టీఆర్ భజనలకే పరిమితమైన పార్వతి తాజాగా ఇద్దరు అల్లుళ్లను సైతం ప్రశంసించడంలో ఆమె రాజకీయ వ్యామోహ ధోరణి తేట తెల్ల మవుతూంది.

-పి. అరుణమ్మ

నెల్లూరు

శృంగారం అసభ్యం కాదు

హిపోక్రసీ మూలంగా డాక్టర్లు సెక్సాలజీని చేపట్టడానికి వెనుకాడడమే గాక సెక్స్ సమస్యలకు గురైన దంపతులకు 'ట్రీట్‌మెంటు' ఇవ్వడానికి అవరోధం కల్పిస్తున్నారు. శృంగారాన్ని అసభ్యంగా పరిగణించక పోతే సమాజ శ్రేయస్సు కోసం నిర్దేశింప బడిన కట్టుబాట్లను విస్మరించి కామ కలాపాలను సాగించే అవకాశాలెక్కువ కాగలవని చిత్తశుద్ధిగా నమ్మేవాళ్లున్నారు. కాని భార్యాభర్తల మధ్య అసభ్యం అనే భావనకు తావు లేకుండా శృంగారం కొనసాగినపుడు పరస్పరం అనురాగం ఆప్యాయతలు పెంపొంది బాధ్యతా రహితమైన కామ కలాపాలు తగ్గుముఖం పట్టే అవకాశం వుందని సెక్సాల జిస్టుల అభిప్రాయం. అందుచేత బాధ్యతా రహిత కామ కలాపాలనే ఖండించాలి. కానిఏకంగా శృంగారమే అసభ్యమన్న పోకడ విచక్షణా రహిత ప్రవర్తనను ప్రోత్సహించే అవకాశముంది.

-డా. ఇ. రాజగోపాల రెడ్డి

నెల్లూరు

రాజరాజేశ్వరి దేవి పై అక్కసు ఎందుకు?

గత నెల 29 తేదీ 'జమీన్‌రైతు' సంచికలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవార్ని గూర్చి చాలా ఎబ్బెట్టుగా వ్రాసారు. జనాకర్షణలో ఫస్ట్ ప్రైజ్ కొట్టేస్తున్నదని, శక్తి దేవత అవడం వల్ల మోజని, ఇన్‌స్టంట్ కాఫీ అని ఏదేదో రాసారు. కాని ఒక విషయం, పార్వతీ దేవి అవతారాల్లో శ్రీ రాజరాజేశ్వరి దేవి ఒకరు. కేవలం భక్తి, ముక్తి కోసం మాత్రమే ఆ తల్లిని సేవిస్తారు. మహిమల కొరకు కాదు. వీధి పక్కన సాది గుడి అన్నారు. అది నేషనల్ హైవే అని మరిచారు. ఇప్పటి ఛైర్మెన్ రాఘవ రెడ్డి గారి పాలనలో అభివృద్ధి చెంది వుండవచ్చు. కాని ఘనత మొత్తం రెడ్డి గారి వల్లే వచ్చిందనడం సబబు కాదు. ఎందువల్లనో మొదటి నుండి రాజరాజేశ్వరి అంటే మీకు అక్కసు. ఈ ధోరణి మంచిది కాదు.

నెల్లూరు -ఎస్.కె. ఆచార్యులు

బిల్‌కలెక్టర్ దోపిడి

రామమూర్తి నగర్‌కు సంబంధించిన కరెంట్ బిల్లులు కోటమిట్టలో కట్టించు కొంటారు. కాని గుమాస్తా టైముకు రారు. కొత్త కౌంటర్‌ను ఇంటి వద్ద ప్రారంభించి ప్రతివారి వద్ద ఐదు రూపాయలు అదనంగా వసూలు చేస్తూ బిల్లు కట్టించు కొంటున్నాడు. ఇది ఎంత వరకు సమంజసమో విద్యుత్ శాఖాధికారులు విచారించి తగు చర్యలు తీసుకోవాలి.

నెల్లూరు -పి. రాఘయ్య

శబాష్ డి.ఎస్.పి.

గూడూరు టౌన్‌లో దసరా వేడుకలు వైభవంగా ఏ విధమైన తగవులు, తంటాలు లేకుండా ప్రశాంతంగా పూర్తి చేయించిన డి.ఎస్.పి. రామకృష్ణ గారిని అభినందించాలి. ముఖ్యంగా, ఆయన తీసుకొన్న రెండు నిర్ణయాలు సాహసంతో కూడుకొన్నవి. ఇంతకు ముందు విద్యుత్ ఆర్చ్‌లు, అలంకరణలకు అడ్డూ అపు లేకుండా మెయిన్ లైన్ల నుండి కరెంట్ తీసుకొనే వారు. డి.యస్.పి ఈసారి నిర్వాహకులు డబ్బు చెల్లించాకే కనెక్షన్లు తీసుకొనేలా చేశారు. అదే విధంగా ప్రజల రక్తపోటు పెంచే లౌడ్ స్పీకర్లను లేకుండా చేసి గొప్ప మేలు చేశారు.

గూడూరు -అవుల కొండయ్య



నిర్యాణము

మా తండ్రి

పెనుబోలు కోటారెడ్డి (దొరస్వామిరెడ్డి)గారు

తేది 8-11-93ది సోమవారం స్వర్గస్తులైనారు.

వారి కర్మకృతువులు

తే. 26-11-93ది శుక్రవారం శిలా ప్రతిష్ఠ.

తే. 27-11-93ది శనివారం ఎత్తుదేవు.

విడవలూరు మండలం వల్లిపేడు గ్రామంలోని

మా స్వగృహమునందు జరుగును.

బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

కుమారులు **పెనుబోలు రాజగోపాల రెడ్డి**

కోరా ఇన్‌స్టిట్యూట్

పెనుబోలు పరంధామిరెడ్డి

మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ధనలక్ష్మి ఆగ్రో ఆయిల్స్

పెనుబోలు భాస్కర రెడ్డి

కుమార్తె **తూపిలి అరుణమ్మ**

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Navagara Paper Products (India) Ltd.,